

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 19 నవంబర్ 2025 16 పేజీలు


**మూడు రాష్ట్రాల పోలీసు బలగాలతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కొరకరాని కొయ్యాగా మారిన మావోయిస్టు అగ్రనేత కేంద్రకమిటీ సభ్యుడు పిఎల్ జి I బెటాలియన్ కమాండర్ మాడివి హిడ్మా అలియాస్ సంతోష్ ఆంధ్రప్రదేశ్ లోని మారేడుమిల్లి టైగర్ జోన్ అటవీప్రాంతంలో మంగళవారం మావోయి స్టులకు గ్రేహౌండ్స్ బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందాడు.**



## ఆపరేషన్ హిడ్మా "సక్సెస్"

# ఎన్‌కౌంటర్

**సరిహద్దులు దాటుతున్నారా.? షెల్టర్ కోసం వచ్చారా..**

ఫలించిన కేంద్ర హోంశాఖ లక్ష్యం..

ఆంధ్ర మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్

అగ్రనేత "హిడ్మా మృతి".. భార్య రాజేతో పాటు మరో నలుగురు

హిడ్మాపై కోటి రూపాయల రివార్డు రాజేపై 50 లక్షలు

మరో 30మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఈ ఎన్ కౌంటర్ లో ఆయన భార్య మడకం రాజే ( సబ్ జోనల్ కమిటీ ) సభ్యురాలు, లక్మల్ అలియాస్ చైతు మల్లు ( మల్లలు ) కమ్లు ( కమ్లేష్ ) మృతిచెందారు. మారేడు మిల్లి అటవీప్రాంతంలోని నల్లూరి జలపాతం సమీపంలో మావోయిస్టు ఉన్నా రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో కూబింగ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టు తారసపడటంతో కాల్పులు జరిగాయి.ఈ కాల్పుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మాతో పాటు ఆయన భార్య రాజేతో పాటు మరో నలుగురు మృతిచెందారు.

**ములుగు జిల్లా క్రైం బ్యూరో, ప్రభాతవార్త**

2లో





2లో

## కొత్త యాప్‌తో రైతులకు తిప్పలు

రైతుల బాధలు పట్టించుకోని ప్రభుత్వాలు

పత్తి కొనుగోలు నిలిపివేయడం దురదృష్టికరం

రెండు రోజులుగా జిన్నింగ్ మిల్లులు మూతపడడంతో

రైతులు ఆందోళన.. నాయకులకు కలెక్షన్స్ ముఖ్యం

బిజెపి ఎమ్మెల్యేలు,ఎంపిల కంటే దిష్టిబొమ్మ నయం

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

వరంగల్ సిటి నవంబర్18 ప్రభాతవార్త కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలనలోరైతులకు కన్నీళ్లే తప్ప, రైతులకు మేలు చేసే పనులు ఒక్కటి లేదని మాజీ మంత్రి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై, బిజెపి పార్టీ లీడర్ల పై మండిపడ్డారు. సిఎం రేవంత్ రెడ్డి మేల్కోనపోతే జూబ్లీ హిల్స్ ముట్టడిస్తామని హెచ్చరించారు. తెల్ల బంగారాన్ని సిఎం ఇంటి ముందు పోస్తామని అన్నారు.

## అంగట్లో ఆహార భద్రత కార్డుల కూపన్ల దందా...

పసర రేషన్ డీలరే ముందంజనే ఆరోపణలు..

ఫోన్ పే కొట్టాల్సిందేనని హుకుం...

సివిల్ సప్లై అధికారుల మౌనం దేనికి సంకేతం..

చర్యలకు వెనకాడుతున్న సివిల్ సప్లై అధికారులు

లబ్ధిదారుల నుండి రూ.50 వసూలు చేసిన రేషన్ డీలర్లు




6లో

## పైసా ముట్టనిదే... ఫైలు కదలదు

ఆర్టీవో ఆఫీస్‌లో బహిరంగా జరుగుతున్న దందా

బ్రోకర్లు లేనిదే ముందుకు కదలని పని

పనిని బట్టి ప్రత్యేక కోడ్..? చేయి తడపనిదే పని మూలకే

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త: జయశంకర్ భూపాలపల్లి ఆర్టీవో కార్యాలయం అడ్డాగా మారింది. అక్కడ ఏపని కావాలన్నా చేయాల్సింది బ్రోకరే. మరి అధికారులు లేరా అంటే ఉన్నారు... కానీ వాళ్ల ప్రజలకు నేరుగా పనిచేయరు. లంచం తీసుకుంటున్నామనే అపవాదు వారికి రావోద్దు. బ్రోకర్ ఇచ్చే డబ్బులైతే ఏ సమస్యా ఉండదు. ఈ తతంగం ఆర్టీవో కార్యాలయంలో నిరంతరం కొనసాగుతున్న పట్టించుకునే నాథుడు లేడు.




2లో

# కొత్త యాప్‌తో రైతులకు తిప్పలు

రైతుల బాధలు పట్టించుకొని ప్రభుత్వాలు

పత్తి కొనుగోలు నిలిపివేయడం దురదృష్టకరం

రెండు రోజులుగా జిన్నింగ్ మిల్లులు మూతపడడంతో

రైతులు ఆందోళన.. కాంగ్రెస్ నాయకులకు కలెక్షన్స్ ముఖ్యం

బిజెపి ఎమ్మెల్యేలు,ఎంపిల కంటే దిష్టిబొమ్మ నయం

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



వరంగల్ సిటి నవంబర్**18** ప్రభాతవార్త కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలనలోరైతులకు కన్నీళ్లే తప్ప, రైతులకు మేలు చేసే పనులు ఒక్కటి లేదని మాజీ మంత్రి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై,బిజెపి పార్టీ లీడర్ల పై మండిపడ్డారు.సిఎం రేవంత్ రెడ్డి మేల్కోనపోతే జూబ్లీహిల్స్ ముట్టడిస్తామని హెచ్చరించారు.తెల్ల బంగారాన్ని సిఎం ఇంటి ముందు పోస్తామని అన్నారు.మంగళవారం హరీశ్ రావు వరంగల్ లోపర్యటనలో భాగంగా శాసన మండలి ప్రతి పక్ష నేత సిరికొండ మధుసుదన్ చారి,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవిందర్ రావు,మాజి ఎంపి బానోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి,చల్లా ధర్మారెడ్డి,నన్నపునేని నరేందర్, తాటికొండ రాజయ్య,వినయ్ భాస్కర్,గండ్ర వెంకటరమణారెడ్డి లు హరీష్ రావు తో కలిసి ఏనుమాముల వ్యవసామార్కెట్ ను సందర్శించారు .రైతుల తో స్వయంగా మాట్లాడారు.వారి ఇబ్బందులను,ప్రభుత్వాల తీరు వలన రైతులు పడుతున్న కష్టాలను, ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసు కున్నారు. ఈసందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోరైతుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు.కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంటా వరకూఅన్నీ సమస్యలేనని విమర్శించారు. సమయానికిఎరువులు అందవు,కరెంట్ సరిగ్గా రాదు,రైతుబంధు లేదు,రుణమాఫీ చేయరు, బోనస్ పంటల బీమా ఊసు మొత్తానికే లేదని ఆవేదవ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్ళు నిలిచిపోవడం రైతులు ఆందోళనకు గురి అవుతున్నారని అన్నారు. కాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇబ్బందులు పడుతున్నారు. కపాస్ యాప్ ద్వారా రైతులు అయెమాయంకు గురై దానిని ఎలా వాడు కోవాలో తెలువని పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు. రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నది.రాష్ట్ర ప్రభున్విరక్ష ్యల్లి వల్ల, బీజేపీ తప్పుడు విధానాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సీసీఐ తుగ్లక్ వంటి పిచ్చి నిర్ణయాలు తీసుకొనిరైతులను ఇబ్బందుల గురి చేస్తున్నదని మొండి పడ్డారు.కపాస్ యాప్ లో 8 నుండి 12 శాతం తేమ ఉండాలనేతుగ్లక్ నిర్ణయాలతో రైతులు రోడ్ల మీద పడేపరిస్థితి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్‌మిల్లులన్నీ రెండు రోజులుగా మూతపడడంతో పత్తి రైతులంత అయోమయంలో ఉన్నారని గుర్తు చేశారు.ఈరోజు వరకు రైతులకు పత్తిని అమ్ముకోవడానికిఅవకాశం లేక అడ్డగోలుగా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది.8,100 రూపాయలు పత్తికి మద్దతు ధర కానీ 6వెల కురైతులు అమ్ముకునే పరిస్థితి ఈ ప్రభుత్వాల వలన ఏర్పడిందని అన్నారు. దీనితో క్వింటాల్ మీద 2వేల రూపాయలు పత్తి రైతులునష్టపోతున్నారని విమర్శించారు.మాటల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అర చేతిలో వైకుంఠం చూపించి రైతులను మురిపించారని అన్నారు.కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు నిర్ణయాలతో రైతులు దళారులకు పత్తి అమ్ము కుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి చిన్న దానికి దిల్లీ పోతుడాడు. మోదీతో దోస్తీ ఉంది కాబట్టి ప్రధానితో మాట్లాడి పత్తి రైతులకు మద్దతు ధర ఇప్పించాలని కోరారు.ఇప్పటికైన కపాస్ యాప్ రద్దు చేసి గతంలో కొనుగొలు చేసిన విధానంలో పత్తి కొనుగొల్లు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఉప ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు పంచారు కాని,ఈ ప్రభుత్వాలు రైతులు మీద ప్రేమ చూపక పోవడం విడ్డూరం.భాజపా ఎంపీ లు ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు.బిజెపి పార్టీ లో ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేలు,ఎనిమిది మంది ఎంపీలు కంటే పంట పొలల్లో ఉండే దిష్టిబొమ్మ నయం అని ఎద్దేవా చేశారు.సీసీఐ నిబంధనలను సవరించి పత్తి కొనుగోలు చేయాలి.విదేశాల నుంచి పత్తి దిగుమతి సుంకాలను కేంద్రం సవరించి,కేంద్రం తీసుకువచ్చిన నిబంధనలు బడా పారిశ్రామిక సంస్థలు వ్యాపారులకు లాభం చేకూర్చే కంటే రైతులకు లాభం వచ్చే విధంగా చేయాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది పాటు విజయోత్సవలు జరుపడం రైతులను మోసం చేసి నందుక అని నిలదీశారు. సీఎం కలెక్షల పై మాత్రమే కాకుండా రైతులను పట్టించుకోవాలని అన్నారు. ఇప్పటికైన రైతులకు చెల్లించాల్సిన ధాన్యంకు బోనస్ వెంటనే మంజూరు చేయాలని అన్నారు.వ్యవసాయ మంత్రి ఢిల్లీ వెళ్లి కేంద్రంతో చర్చలు జరిపి తేమ శాతంను సవరించి పత్తి కొనుగోలు చేయాలి డిమాండ్ చేశారు.లేకుంటే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# పైసా ముట్టనిదే... ఫైలు కదలదు

ఆర్టీవో ఆఫీస్‌లో బహిరంగా జరుగుతున్న దందా

బ్రోకర్లు లేనిదే ముందుకు కదలని పని

పనిని బట్టి ప్రత్యేక కోడ్....?.. చేయి తడపనిదే పని మూలకే

మొదటిపేజీ తరువాయి

జిల్లా కలెక్టర్, రవాణాశాఖ ఉన్నతాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో ఎవరేం చేస్తారనే ధైర్యంతో బ్రోకర్లు, అధికారులు మూడు పువ్వులు, ఆరు కాయలుగా వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారు.

## నేరుగా వెళ్తే పని కాదు....

ఆర్టీవో కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ కోసం వెళ్లినా, రెన్యూవల్ చేయించాలన్నా, వాహనం ఫిట్‌నెస్ కోసం వెళ్లినా నేరుగా ఏపని కాదు. అలా చేయాలంటే దానికి సవాలక్ష కారణాల చూపి అధికారులు ఫైల్‌ను మూలకేస్తారు. కార్యాలయం చుట్టి తిరిగి వేసాగే పౌరులు గత్యంతరం లేక బ్రోకర్లను ఆశ్రయిస్తున్నారు. సామాన్యులు నేరుగా వెళ్లే రాని అడ్డంకులు బ్రోకర్లు వెళ్లగానే చిటుక్కున పని అయిపోతున్న పరిస్థితే జయశంకర్ భూపాలపల్లి ఆర్టీవో కార్యాలయంలో నిత్యం కన్పిస్తోంది. ఇక్కడ అధికారుల కన్నా బ్రోకర్లదే రాజ్యం అన్నట్టుగా ఉంది. రూ. 1,000 చలానాకు, రూ.3వేలు వసూలు చేస్తూ అందులో కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు వాటాలు పంచుతున్నారు. ఇది ఆర్డీవో కార్యాలయంలో జరిగే నిత్యతంతే.

## రూ. లక్షల్లో సంపాదన

ఆర్టీవో కార్యాలయంలో బ్రోకర్ల రాజ్యమే నడుస్తోంది. ఒక్కో బ్రోకర్ రోజుకు రూ. 10వేల నుంచి 30వేల వరకు సంపాదిస్తున్నట్లు సమాచారం. అక్కడ ఒక్కరోజు బ్రోకర్ల ద్వారా వసూలయ్యే ఆదాయమే రూ.లక్షల్లో ఉంటుంది. దానిలో కార్యాలయంలో పనిచేసే కానిస్టేబుల్ నుంచి ఉన్నతాధికారి వరకు వాటాలు పంచుకోవడం నిరంతర ప్రక్రియగా మారింది. భూపాలపల్లి ఆర్టీవో కార్యాలయంలో సిబ్బంది అక్కడక్కడ కనిపిస్తే బ్రోకర్లు మాత్రం అంతటా దర్శనమిస్తునే ఉంటారు. కార్యాలయ ప్రాంగణం మొదలు... అధికారుల గదుల్లోను వారే దర్శనమిస్తారు. ఓసామాన్యుడు అధికారిని కలవాలంటే గంటల తరబడి గది గుమ్మం వద్దే నిల్చోవాలి... కానీ బ్రోకర్ అయితే దర్జాగా ఆఫీసర్ వద్దకు వెళ్లి సంతకం చేయించుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. ఫిట్‌నెస్ బస్సుల నేపంతో ప్రైవేటు పాఠశాలల వద్ద రూ. లక్షలను ఆర్టీవో అధికారులు దండుకున్నట్లు ఆరోపణలున్నాయి.

# ఆపరేషన్ హిడ్మా "సక్సెస్ "

ఫలించిన కేంద్ర హోంశాఖ లక్ష్యం

ఆంధ్ర మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్

అగ్రనేత "హిడ్మా మృతి".. భార్య రాజేతో పాటు మరో నలుగురు

హిడ్మాపై కోటి రూపాయల రివార్డు రాజేపై 50 లక్షలు

మరో 30మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

విజయవాడలో 27 మందిని

సరిహద్దులు దాటుతున్నారా.? షెల్టర్ కోసం వచ్చారా..

**ములుగు జిల్లా క్రైం బ్యూరో, ప్రభాతవార్త :** మూడు రాష్ట్రాల పోలీసు బలగాలతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కొరకరాని కొయ్యాగా మారిన మావోయిస్టు అగ్రనేత కేంద్రకమిటీ సభ్యుడు పిఎల్ జి 1 బెటాలియన్ కమాండర్ మాడివి హిడ్మా ఆలియాస్ సంతోష్ ఆంధ్రప్రదేశ్ లోని మారేడుమిల్లి టైగర్ జోన్ అటవీప్రాంతంలో మంగళవారం మావోయి స్టులకు గ్రేంహడ్స్ బలగాలకు మద్య జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందాడు. ఈ ఎన్ కౌంటర్ లో ఆయన భార్య మడకం రాజే ( సబ్ జోనల్ కమిటీ ) సభ్యురాలు, లక్మల్ ఆలియాస్ చైతు మల్లు ( మల్లలు ) కమ్లు ( కమ్లేష్ ) మృతిచెందారు. మారేడు మిల్లి అటవీప్రాంతంలోని నల్లూరి జలపాతం సమీపంలో మావోయిస్టు ఉన్నా రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో కూబింగ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టు తారసపడటంతో కాల్పులు జరిగాయి.ఈ కాల్పుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మాతో పాటు ఆయన భార్య రాజేతో పాటు మరో నలుగురు మృతిచెందారు.హిడ్మాపై కోటి రూపాయల రివార్డు ఉండగా ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉంది.ఉద్యయ వ్యూహకచ్చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా పువ్వర్తి ( పువ్వారు ) గ్రామంలో 1981 జన్మించాడు.10 తరగతి వరకు చదివిన హిడ్మా గ్రామంలోని వచ్చి మావోయిస్టులు ఆలపించే విప్లవ గీతాల పట్ల ఆకర్షితుడై 16 ఏళ్ల చిరుప్రాయంలోనే ఉద్యమ బాట పట్టాడు.పిఎల్ జిఏ సభ్యుడిగా ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించిన సుక్మా బీజాపూర్ దంతెవాడ జిల్లాలలో పనిచేసి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు అయ్యాడు. ఉద్యమంలోనే ఉన్న అగ్రనేత మల్లోజులు ఆశన్న బస్వరాజ్ వంటి అగ్రేనేతల వద్ద హిందీ ఇంగ్లీష్ బాషలతోపాటు మందుపాతర తయారీ రాకెట్ లాంఛర్ల వినియోగం వంటి వాటిపై శిక్షణ తీసుకున్నాడు.అంతే కాకుండా శత్రువులను టార్గట్ చేసి పని సునాయాసంగా అమలుపర్చడంలో దిట్టగా పేరుగడించాడు. మావో ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉన్న పిఎల్ జిఏ బలగాలకు మిలటరీ ఛీఫ్ గామారి యుద్ధతంత్రంలో ఆరితేరాడు.అందుకే అతిపిన్న వయస్సులోనే కేంద్రకమిటి సభ్యుడు అయ్యాడు.హిడ్మా నేతృత్వం వహించిన 26 ఎన్ కౌంటర్లలో అన్నిటిలో అధిపత్యం చెలాయించాడు.2010లో దంతెవాడ జిల్లాలో 76 మంది సిఆర్పీఎఫ్ బలగాలకు చంపిన ఘనటలో 2013లో జిరామ్ లోయలో సల్వాజుడుం నేత సిజి కాంగ్రెస్ అగ్రనాయకుడు మహేంద్ర కర్మ కేంద్రమంత్రి సుక్లా వంటి అగ్రనేతలు ప్రయాణిస్తున్న వాహనంపై దాడిలో 2021లో సుక్మా బీజాపూర్ జిల్లాల సరిహద్దులో 22 మంది భద్రతా బలగాలను మట్టుబెట్టిన ఘటనలో ప్రధాన సూత్రదారిగా ఉన్నాడు.ఇన్ని ఘటనల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న హిడ్మా ఆ సమయంలో పోలీసులకు సవాల్ విసిరాడు.నేను దక్షణ బస్తర్ ప్రాంతంలోనే ఉంటా అవసరమైతే ఎదుర్కోండి అని సవాల్ విసిరాడు.దీంతో హిడ్మా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మోస్టు వాంటెడ్ నేతగా మారాడు.హిడ్మా లక్షంగా కూబింగ్‌హిడ్మాను పట్టుకోవడమా లేదా అంతం చెయ్యడమా అనే లక్షంతో గత రెండేళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషిచేస్తున్నాయి.దట్టమైన దండకారణ్యంలో ధర్మల్ ఇమేజింగ్ సిస్టం ద్వారా హిడ్మా కదలికలపై నిఘా పెట్టారు.స్వగ్రామం పువ్వర్తితోపాటు గర్రిగుట్టలు మరో 125 గ్రామాలపై కన్నేసి సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.హిడ్మాను పట్టుకోవడం కోసం డ్రోన్లు శాటిలైట్ సిస్టం ( ధర్మల్ ఇమేజింగ్ సిస్టం) వంటి వాటిని వాడారు అంటే అర్ధం చేసుకోవాలి.ధర్మల్ ఇమేజింగ్ సిస్టం ( కెమెరా ) దేశ సరిహద్దులో వినియోగిస్తారని తెలిసింది. శత్రువులు ఎక్కడ ఉన్నారు వారి కదలికలు ఎలా ఉన్నాయి అనే ఆధారంగా ఆపరేషన్ చేపట్టవచ్చును ఇటీవల వీటిని ఆధారం చేసుకొని అగ్రనేతల ఎన్ కౌంటర్లు జరిగినట్లు తెలుస్తుంది.ఆంధ్ర ఒరిస్సా బోర్డర్లపై నిఘాచత్తీస్‌గఢ్ లో రోజురోజుకు హిడ్మతో పాటు మరి కొందరిపై అగ్రనేతలపై నిఘా ఎక్కువ అవ్వడంతోపాటు వారి స్థావరాలైన కర్రిగుట్టలు అబూజ్ మఢ్ ప్రాంతాలను భద్రతా బలగాలు తరచూ చుట్టుముట్టుతున్నాయి.ఈ నేపద్యంలో మావోయిస్టు అగ్రనేతలు హిడ్మా దేవ్ జీ వంటి నేతలు ఇక్కడ ఉండటం సేఫ్ కాదని ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ ( ఏవోబి) మకాం మార్చుతున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది.అప్రమత్తమైన కేంద్ర హోంశాఖ చత్తీస్‌గఢ్ తెలంగాణా ( ఏవోబి ) ప్రాంతాలలో హైలర్ట్ ప్రకటించింది.ఈ క్రమంలో ఏవోబిలోని మారేడుమిల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టుల ఉణికి పసిగట్టి కూబింగ్ చేపట్టగా గ్రేహండ్స్ బలగాలకు మంగళవారం ఉదయంలో మావోయిస్టులు తారసపడటంతో కాల్పులు జరిగాయి.గ్రేహండ్స్ బలగాల కాల్పుల్లో హిడ్మాతోపాటు మరో ఐదుగురు మృతిచెందారు.హిడ్మా మృతితో దండకారణ్యం దిగాలుగా ఉంది.మృతి వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతదేహం కోసం మారేడుమిల్లికి బయలు దేరినట్లు తెలిసింది.

## అమిత్ షా డెడ్ లైన్ లోపే హిడ్మా హతం

మావోయిస్టు మోస్టు వాంటెడ్ నేత హిడ్మాను నవంబర్ 30 నాటికి హతం చెయ్యాలని కేంద్ర బలగాలకు హోంశాఖ మంత్రి అమిత్ షా డెడ్ లైన్ విధించారు.ఆయన ఇచ్చిన గడువు కన్నా ముందే హిడ్మాను ఎన్ కౌంటర్ చేసారు.తల్లి కోరిక తీరకుండానే అనంతలోకానికి..ఇంటికి రా బిడ్డా నిన్ను చూడాలని ఉంది.లేదంటే ఈ ముసలి వయస్సులో నిన్ను వెతుక్కుంటు నేనే అడవిలోకి వస్తాను..ఇక్కడే ఉంది ఎదో ఒక పని చేసుకొని బ్రతుకుదాం అని హిడ్మా తల్లి వేడుకుంది.చత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ శర్మ హిడ్మా స్వగ్రామం పువ్వర్తి చేరుకోని హిడ్మా తల్లితో ముచ్చటించారు.లొంగిపొవాలని కోరారు.అమె సహపంక్తి భోజనం చేసారు.ఇది జరిగిన 10 రోజులు గడిచిన తర్వాత మారేడుమిల్లి అటవి ప్రాంతంలో కొడుకు మరణవార్త విన్న తల్లికి తీవ్ర విషాదానికిలోనైంది..అసలేం జరిగింది..మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా మృతిపై మేధావుల్లో అనేక సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి. దండకారణ్యంలో అణువణువు తెలిసిన వ్యక్తి సుమారు రెండున్నర దశాబ్ధాలుగా ఎదురులేని శక్తిగా భద్రతా బలగాలను ముప్పుతిప్పులు పెట్టిన నేత అనేక ఎన్ కౌంటర్ల నుండి తృటిలో తప్పించుకోని తనకు ఎటువంటి పట్టులేని ఏవోబి ( మారేడుమిల్లి ) ఏరియా ఆ ప్రాంతం గురించి అంతగా తెలియని వ్యక్తి దండకారణ్యాన్ని వీడి ఏవోబి లోకి ఎందుకు వెళ్లాడు.షెల్టర్ తీసుకోవడానికి వెళ్లాడా..? లేక అక్కడ నుండి నల్లమలకా.. లేదా దేశం దాటి నేపాల్‌కి వెళ్తున్నాడా అనే సందేహాలు మేధావి వర్గాలు విష్లేషకుల్లో ఉత్పన్నం అవుతున్న ప్రశ్న అయితే హిడ్మా దళంలో 100 నుండి 200 మంది వరకు సభ్యులు ఉంటారు.వీరందరూ ఎక్కడ ఉన్నారు సేఫ్ జోన్ కి వెళ్లేందుకు విజయవాడ వచ్చారా వచ్చిన సమయంలో నిఘా వర్గాలకు సమాచారం అందటంతో వీరందరినీ అదుపులోకి తీసుకున్నారా అదుపులో ఉన్నవారిలో హిడ్మా ఉండటంతో హిడ్మాతో పాటు మరో 5గురిని ఎన్ కౌంటర్ చేసారా అన్న సందేహాలు పలువురిలో కలుగుతున్నాయి.. విజయవాడ పోలీసులకు ఓ ఇంట్లో పట్టుబడిన 27 మంది పట్టుబడినట్లు చెప్తున్నారు. మిగిలిన సభ్యులు ఎంత మంది ఉన్నారు.ఇంకా ఎక్కడ ఉన్నారు.అసలేం జరిగింది అన్నదానిపై మావోయిస్టులు నోరువిప్పితే ఈ ఎన్ కౌంటర్ పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.





# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

**ఖానాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త**

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.జ్యోతి అన్నారు. మంగళవారం ఖానాపురం ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నాషా ముక్త్ భారత్ అభియాన్ అనే జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ లేని తెలంగాణ సాధించడం కోసం ప్రజల్లో యువతలో అవగాహన కల్పించడమే ఈ యొక్క కార్యక్రమం ఉద్దేశమన్నారు. యువత నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల



మత్తులో జీవితాలు పాడు చేసుకోవద్దని, ప్రస్తుతం గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, చెర్రీస్ తదితర మాదకద్రవ్యాలకు బానిసలై కొంతమంది యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత దేశం రాష్ట్రంగా మారాలంటే డ్రగ్స్ మీద అవగాహన పెంచుకోవాలని అందుకోసమే ప్రతిజ్ఞ చేయించడం అయినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖ్లర్లు డాక్టర్ కల్పడాక్టర్ సునీత, నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, హేమలత, సబిత ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాసచారి, హెల్త్ సూపర్వైజర్ దేవికా, హెల్త్ అసిస్టెంట్ లుగోడిశాల భాస్కర్,విజయ,వినోమొక్ష మేరీ, సునీత, సుజాత, రజిత, రమ్య హరికిషన్ఆశాలు సంచ్యిట్టి ,శ్రీలత పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పాడి ఆవును చంపిన గుర్తుతెలియని వ్యక్తులు

**చిల్పూర్, నవంబరు 18 ప్రభాతవార్త :**



గుర్తుతెలియని దుండగులు పాడి ఆవును అత్యంత పాశవికంగా చంపివేసిన సంఘటన చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో నెలకొంది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో శివరాత్రి వెంకటేష్ అనే రైతు తన బావిదగ్గర దొడ్డిలో కట్టివేసి ఉన్న ఆవును సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు అత్యంత పాశవికంగా చంపి ఆవు కుడికున్న, ఎడమ వైపు ఉన్న కొమ్మును కోసి పట్టుకెళ్లినట్లు తెలిపారు. బాధిత రైతు శివరాత్రి వెంకటేష్ మాట్లాడుతూ నెలరోజుల క్రితమే ఆవును రూ.55వేలు వెచ్చించి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తంచేశారు. బాధితుడు శివరాత్రి వెంకటేష్ చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెట్రోలింగ్ కానిస్టేబుళ్లు వీరన్న, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, రంగు రమేష్, పల్లపు తిరుపతి పాల్గొన్నారు.

## గోవిజ్ఞాన్ పరీక్షలో విద్యార్థినిల ప్రతిభ

**-గోవిజ్ఞాన్ నాయకులు కృష్ణమూర్తి**

**బయ్యారం, నవంబర్18, ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో గోవిజ్ఞాన్ గో సంరక్షణపై విద్యార్థిని విద్యార్థులకు గోవిజ్ఞాన పరీక్షలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. దీనిలో భాగంగా మంగళవారం బయ్యారం మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను మండల గోసంరక్షణ నాయకులు బిజ్జ కనకయ్య ఆధ్వర్యంలో జిల్లా నాయకులు కందాల కృష్ణమూర్తి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవు విశిష్టత, వాటి ప్రాధాన్యత సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం అన్నారు. గోహింస చేయరాదని, ఇంటింటికి గోవు ఉన్నప్పుడే సమాజం, ధరణి సుభిక్షంగా ఉంటుందన్నారు. వన్నం బాబురావు, తుమ్మల శ్రీనివాస్, ఇంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వణికిస్తున్న చలికి ఒకరు మృతి

**కొత్తగూడ నవంబర్ 18 ప్రభాతవార్త**



కనిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి దీంతో చలి తీవ్రత అధికంగా ఉండటంతో మండల కేంద్రంలో జిమ్మిడి వెంకటయ్య 65 ఒకరు మృతి చెందాడు. కు టుంబికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా వున్నాయి. మంగళవారం ఉదయం చలి తీవ్రతకు తట్టు కోలేక మృతి చెందని వారు తెలిపారు.

## జాడి సమ్మయ్య హత్య నిందితులకు రిమాండ్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**



జాడి సమ్మయ్య ను హత్య చేసిన ముగ్గురు వ్యక్తులలో ఇద్దరు వ్యక్తులు నల్లూరి సాంబయ్య, నల్లూరి అనసూర్య,సిసిఎల్ లను ములుగు బస్ స్టాండ్ సమీపంలో వారు హనమకొండకు వెళ్లుటకు సిద్ధంగా ఉండగా అదుపులోకి తీసుకొని అందులో ఇద్దరిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచి రిమాండ్ నిమిత్తం ఖమ్మం జైలుకి తరలించడం తరలించారు. అదేవిధంగా మరొక సీసీఎల్ ను జువెనైల్ హోమ్ కు తరలించడం జరిగిందని ములుగు సీఐ తెలిపారు.

## ప్రజా సేవ ప్రజాప్రతినిధుల సొత్తు కాదని నిరూపించిన ఎస్ఐ

**సంగెం, నవంబర్ 18, ప్రభాతవార్త**

ప్రజా సేవ అనేది కేవలం ప్రజాప్రతినిధుల సొత్తు కాదనే బావాజాలాన్ని నిరూపిస్తూ సమాజంలో ప్రతి పౌరుడు మొదలుకొని ప్రభుత్వ అధికారులు కూడా సేవ చేయచ్చు అనే సాత్వ్రర్యాన్ని రూడీ చేస్తూ చూపించారు. వివరాల్లోకి వెళితే సంగెం మండల పిఎస్‌లో ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఆర్.వంశీకృష్ణ తమ యొక్క మానవత సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని గవిచర్ల సంగెం మండల కేంద్రానికి గవిచర్ల గ్రామానికి ప్రధాన రహదారి వెంట ఇటీవల కురిసిన భారీ తుఫానుకు ఇరువైపుల భారీగా తుప్పలు, చెట్లు, తుమ్మలు పెరిగి రోడ్డుకు అడ్డంకిగా మారి ప్రయాణికులను నరకం చూపించిన నేపథ్యంలో ఇట్టి సంఘటనను తెలుసుకున్న ఎస్ఐ నేరుగా వచ్చి చూడటంతో చలించిపోయిన ఎస్ఐ వంశీకృష్ణ హుటాహుటిన తమ సొంత ఖర్చులతో దోజర్ సహాయంతో సంగెం నుండి గవిచర్ల వయా రామచంద్రాపురం సాపూర్ లోహిత, పెద్దతండా వరకు ఏపుగా పెరిగిన పట్నంతుమ్మలు పిచ్చిమొక్కలను తొలగించి ఆయా గ్రామాల ప్రజల అసౌకర్యాన్ని తొలగించి ప్రయాణికులకు సౌకర్యాన్ని కల్పించడంతో మండల ప్రజలు, రైతులు, మాజీ ప్రజాప్రతినిధులచే షబాష్ ఎస్ఐ అనిపించుకొని ప్రశంసలు తెలియజేయడంతో ప్రజా సేవ అనేది కేవలం ప్రజాప్రతినిధుల సొత్తుకాదనే బావాజాలాన్ని ఎస్ఐ వంశీ కృష్ణ తొలగింప చేశారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పీసీసీ సభ్యులు

**నెక్కొండ, నవంబర్ 18, ప్రభాతవార్త**



నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో గ్రామ లక్ష్మి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్నిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, ఏపీఎం కిరణ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు ఈదునూరు సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మామిళ్ళ మల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్, మాజీ సర్పంచ్ ఎర్ర సాంబయ్య, నాయకులు తంశెట్టి సాంబయ్య, దొమ్మటి సుధాకర్, ఎర్ర విజేందర్, పోకల ముత్తయ్య, వడ్డే సురేష్, దాసరి సంపత్, రామలక్ష్మి మహిళా సంఘం అధ్యక్షురాలు రాళ్ల బండి వాణి , కార్యదర్శి సింగిరెడ్డి కోమల తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్లో రైతులకు యూరియా సరిపడా అందించాలని

**దుగ్గొండి, నవంబర్ 18, ప్రభాతవార్త**



రబీ సీజన్లో రైతులకు సరిపడా యూరియాను అందించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని మంగళవారం అందించారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి మాట్లాడుతూ దుగ్గొండి మండలంలోని రైతాంగానికి ఖరీఫ్ సీజన్లో యూరియా సరిపడ అందించగా పంటలు సరియైన సమయంలో యూరియా వేయకపోవడం వలన నానో యూరియా పంటలపై తక్కువ ప్రభావం చూపడం వలన దిగుబడి తగ్గాయని తక్షణమే రబీ సీజన్ కి రైతులందరూ యూరియా అందించాలని మండలంలోని అన్ని ఫర్టిలైజర్ షాపులకి యూరియా ఇవ్వాలని రైతులకు యూరియా బస్తాలకు ఎలాంటి షరతులు లేకుండా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, మండల కార్యదర్శి అక్కెపల్లి సుధాకర్, రైతు నాయకులు గొర్రె సంజీవరెడ్డి, రైతులు చల్ల సుభాష్ రెడ్డి, చల్ల వేణువర్ధన్ రెడ్డి, నకిరబోయిన సదయ్య తదితరులు పాల్గొన్నారు.


**వేలం పాట**

ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో పాత కర్రలు, ఇనుప సామానులు వేలం వేయడానికి నిర్ణయించడం జరిగింది. ఈ వేలం పాటలో ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొనగలరు.

**తేది:** 26.11.2025 బుధవారం రోజున మధ్యాహ్నం 2 గం॥లకు,
**స్థలం:** ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు), కోరుట్ల

సం/- గౌసూర్ రెహమాన్, Principal, Govt. Junior College, Korutla
కె.గంగాధర్, కన్వీనర్, JL in Botany, GJC (G), Korutla, Cell: 94924 56612

కాటారం వార్త

# స్థానిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

-యువత సన్మార్గం వైపు పయనించాలి..

-కాటారం డిఎస్పీ ఏ.సూర్యనారాయణ

-కాళేశ్వరంలో పోలీసుల కార్డెన్‌సర్చ్

-నెంబర్ ప్లేట్ లేని 3వాహనాలు సీజ్

-11వాహనాలకు జరిమానా విధింపు

మహదేవపూర్, నవంబర్ 18, ప్రభాతవార్త



కాళేశ్వరం గ్రామంలో కాళేశ్వరం పోలీస్ ఆధ్వర్యంలోకార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహదేవపూర్ సీఐ మహదేవపూర్ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై తమాష రెడ్డి మాట్లాడుతూ..36 వాహనాలను తనిఖీ చేసి, 3 నెంబర్ ప్లేటు లేని వాహనాలను సీజ్ చేసి, 11 వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తులతో సమావేశం అయ్యారు. అలాగే నిషేధిత పదార్థాలైన గుడుంబాను, గంజాయి, గుట్కాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని, అలాగే రాబోయే రోజుల్లో గ్రామ పంచాయతీ ఎలక్షన్‌లో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. కొత్తవారు ఎవరు వచ్చిన తమకు సమాచారం అందించాలని, అలాగే మీ ఊరి నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం మాకు తప్పకుండా తెలియజేయాలని తెలిపారు. కొత్తవారు ఎవరు ఊరిలోకి వచ్చిన పోలీసులకి సమాచారం అందించాలని సూచించారు. ఊరిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అని, వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు సీఐ, కాళేశ్వరం ఎస్సై తమాష రెడ్డి, ఎస్సై-2 కె.భగవత్, మహదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్, ఎస్సై-2 శశాంక్, పలిమెల ఎస్సై రమేష్, టీజీఎస్పీ పార్టీ, స్పెషల్ పార్టీ, సివిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనలో క్రియాశీల భాగస్వాములు కావాలి

-ఐసిడిఎస్ గంగారం సెక్టార్ సూపర్‌వైజర్ వీణ

-విద్యార్థులచే మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ క్రియాశీల భాగస్వాములు కావాలని గంగారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వీణ అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని గంగారం సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రాలలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేపించారు. డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, ఏ ఒక్కరూ డ్రగ్స్ భారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయడంతో పాటు, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వీణతో పాటు అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత రెడ్డి, ఎల్.కమలాదేవి, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక

-మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర హాస్టల్లో వైద్య శిభిరం

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త

కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర హాస్టల్లోస్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిభిరం నిర్వహించారు. పిల్లలకు పర్సనల్ హైజిన్ గురించి, పరిసరాల పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాషింగ్, రక్తహీనత, పౌష్టిక ఆహారం గురించి, క్రీడల పట్ల ఆసక్తి గురించి అవగాహన కల్పించారు. పిల్లలను పరీక్ష చేసి మందులు పంపిణీ చేశారు. వంటశాలను, స్టోర్ రూమ్‌ను, శానిటేషన్‌ను పరిశీలించారు. పిల్లలకు ఇచ్చే ఆహారం పట్ల శుభ్రత గురించి, పిల్లలకు ఈ చలికాలంలో ఎప్పటికప్పుడు వేడిగా చేసిన ఆహార పదార్థాలను ఇవ్వాలన్నారు. చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, త్రాగునీటిపైన, వాడకం నీటి పైన ఎల్లప్పుడూ మూతలు పెట్టి ఉంచాలని సూచించారు. పిల్లలు వాడుకునే బెడ్ షీట్స్‌ను వేడినీళ్లతో పిండించాలని తెలియజేశారు. డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రగ్స్ వ్యతిరేకత దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య ఆరోగ్య శిభిరంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్‌లు లక్ష్మి ్మ, నిర్మల, ఆశా కార్యకర్త రాజేశ్వరి, ఎంజెపి హాస్టల్ ఉపాధ్యాయ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో మరింత ఉత్సాహంతో రాణించాలి

-కస్తూరిబా కాటారం ప్రిన్సిపాల్ చల్ల సునీత

-జిల్లా యువజన ఉత్సవాల్లో కేజీబీవి విద్యార్థుల విజయం

-అభినందించిన కస్తూరిబా ఉపాధ్యాయ బృందం

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



కాటారం కస్తూరిబా విద్యార్థులు యువజన ఉత్సవాల్లో తమ ప్రతిభను మరొకసారి చాటుకున్నారు. మంగళవారం ఇల్లందు క్లబ్ భూపాలపల్లి నందు నిర్వహించిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో కస్తూరిబా విద్యార్థినులు బృంద గీతంలో పరిమళ బృందం తొలి బహుమతి (ఫస్ట్ ప్రైజ్) సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. అలాగే బృందనృత్య విభాగంలో కూడా అద్భుత ప్రతిభ చూపి సౌమ్య బృందం రెండో బహుమతి (ద్వితీయ) సాధించి మరో విజయం నమోదు చేసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసిన ఉపాధ్యాయులకు, ప్రోత్సాహం అందించిన ప్రిన్సిపాల్ చల్ల సునీతకి, సిబ్బందికి, విద్యార్థినీలు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా ఇదే ఉత్సాహంతో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ సిస్టమ్‌తో నిరంతర విద్యుత్ సరఫరా

-టీఎస్ ఎంపీడీసీఎల్ డిఈ పాపిరెడ్డి

భూపాలపల్లి(గణపురం), నవంబర్ 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకే డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరిగిందనిటీఎస్ ఎంపీడీసీఎల్ డిఈ పాపిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపూర్ సబ్ స్టేషన్ లో డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ సిస్టమ్ ను డిఈ ఎంఆర్ టీ సదానందం తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీని వల్ల కంట్రోల్ రూమ్ నుండే సబ్ స్టేషన్ లను ఆపరేటర్స్ లేకుండా నియంత్రించవచ్చని అన్నారు. ఈఆటోమేషన్ వ్యవస్థలు విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి, మానవ ప్రమేయం లేకుండా నియంత్రించడానికి సహాయపడుతాయని తెలిపారు. ఎడిఈ ఆపరేషన్ నాగరాజు, ఎడిఈ ప్రొటెక్షన్ ప్రశాంత్ రెడ్డి, ఎఈ వెంకట రమణ, సబ్ ఇంజనీర్ రజినీకాంత్, మహేశ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తేనేటీగల పెంపకంతో అధిక లాభాలను ఆర్జించవచ్చు

-కాటారం ఏఎంసీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఉచిత తేనెటీగల పెంపకం కార్యక్రమాన్ని వారం రోజులపాటు నిర్వహించనున్నట్లు కాటారం ఏఎంసి ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య తెలిపారు. తేనెటీగల పెంపకం, తేనె విక్రయం ద్వారా రైతులు అధిక లాభాలు ఆర్జించి జీవనోపాధి పొందాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ సదుపాయం కూడా ఉందని, ఆసక్తిగల రైతులు 25 మందికి మాత్రమే శిక్షణ అవకాశముంటుందని తెలిపారు. కావున రైతులంతా ఇట్టి అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. సంజన రైతులకు తేనెటీగ పెంపకంలో మెలకువలు, జాగ్రత్తల గురించి ప్రత్యక్షంగా వివరించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల రైతులు 9505509988 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## జిల్లా యువజనోత్సవాలలో మహదేవపూర్ విద్యార్థుల ప్రతిభ

మహదేవపూర్, నవంబర్ 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో జిల్లా స్థాయి యువజనోత్సవాలలో భాగముగా నిర్వహించిన సాంస్కృతిక, సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్‌లో మహదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ క్లీనర్‌కు మొదటి బహుమతి రావడం జరిగిందని తెలిపారు. దీనిని ప్రదర్శించిన కొక్కు దత్త సాయి, శ్రీహర్షిత్, అక్షి త్‌లను నిర్వాహకులు అభినందించి బహుమతులు అందజేశారు. అలాగే కవితల పోటీలో పంబీ అక్షి త్ సాయి మొదటి బహుమతి పొంది రాష్ట్ర స్థాయిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. జిల్లా స్థాయిలో రెండు మొదటి బహుమతులు పొందిన విద్యార్థులను, వీరికి గైడ్ టీచర్‌గా వ్యవహరించిన మడక మధుని ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త



యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ అందమైన జీవితాన్ని ఛిద్రం చేసుకోవద్దని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్ అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ఆదేశాల ప్రకారం నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా డ్రగ్స్ నిర్మూలన పై సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశాన్ని మాదకద్రవ్యాల వినియోగం నుండి విముక్తి చేసే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన ఒక జాతీయ కార్యక్రమం గత 5సంవత్సరాలుగా కొనసాగుతుందని మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే తీవ్రమైన సామాజిక, మానసిక మరియు శారీరక సమస్యలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు మరియు మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతుందని విద్యార్థులందరూ మాదక ద్రవ్యాల పై అవగాహన కలిగి ఉండి వాటికి దూరంగా ఉండాలని, తెలియక ఎవరైనా బానిస అయితే మాదకద్రవ్యాల నివారణ, చికిత్స, పునరావాసం గురించి వారికి తెలియజేస్తూ మాదకద్రవ్యాలకు బానిసలైన వ్యక్తుల పట్ల సమాజంలో ఉన్న వివక్ష, కళంకాన్ని తగ్గించి, వారిని తిరిగి సమాజంలోకి సజావుగా కలిసేలా ప్రోత్సహించడం ప్రాథమిక కౌన్సెలింగ్ తక్షణ సేవలకు 14446 నంబర్‌కు సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగ సమస్యను సమర్థవం తంగా పరిష్కరించ డానికి, ఆరోగ్యకరమైన, మాదకద్రవ్యాలు లేని భారతదేశాన్ని నిర్మించడానికి మీ వంతు కృషి చేయాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రాంబాబు విద్యార్థుల చేత డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. సంధ్య ఎన్‌సిసి కేర్‌టేకర్ రాజీరు తో పాటు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, ఎన్సిసి క్యాండిడేట్స్ పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్ పేరుతో కొత్త డ్రామాలు

**-మాజీ సర్పంచ్ విజయరామరాజు**

చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దేశ్వర ఆలయంలో వృద్ధుల సంక్షేమం సంఘ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే వద్దకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు తప్పు కప్పిపుచ్చుకునేందుకు కమ్యూనిటీ హాల్ పేరుతో కొత్త డ్రామ ఆడుతున్నారని గ్రామ మాజీ సర్పంచ్ విజయరామరాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తాను ఎక్కడ గ్రామ అభివృద్ధిని అడ్డుకోమన్నారు. ప్రొసీడింగ్ కాపీ వస్తే గ్రామ సభలో గాని పత్రిక ముఖంగా గాని నాయకులు విడుదల చేయాలన్నారు. వాస్తవాలు చూపిస్తే ముక్కు నేలకు రాస్తాం. లేదంటే బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. అంతేకాదు గ్రామంలో స్మశాన వాటిక అధ్వానంగా మారిందని, సెంట్రల్ లైటింగ్, వీధుల్లో లైటింగ్ లేదని గత రెండు సంవత్సరాలుగా మినరల్ వాటర్ ప్లాంట్ మూత పడిందని, సైడ్ కాలువలు అద్వానంగా ఉన్నాయన్నారు. ఆలయంలో ఎలాంటి ప్రైవేటు భవన నిర్మాణాలు చేపడితే ప్రజలు ఊరుకోరన్నారు.

## అనారోగ్య సమస్యలతో యువకుడు ఆత్మహత్య

నెక్కొండ, నవంబర్ 18, ప్రభాతవార్త



అనారోగ్య సమస్యలు తాలలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన మండలంలోని బొల్లికొండ గ్రామంలో మంగళవారం నెలకొంది. వివరాల్లోకి వెళితే బొల్లికొండ గ్రామానికి చెందిన బానోతు సురేష్(29) అనే వ్యక్తి తీవ్రమైన కడుపునొప్పితో గత కొంత కాలం నుండి బాదపడుతూ చికిత్స పొందుతున్నాడు. అయినప్పటికి ఎలాంటి ఫలితం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం సాయంత్రం సమయంలో పురుగుల మందు త్రాగాడన్నారు. ఇది గమణించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరళిస్తున్న క్రమంలోనే మార్గమధ్యలో మృతిచెందాడని మృతుని తండ్రి బాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

## బాల్యవివాహాలను నిర్మూలించాలి

దుగ్గొండి, నవంబర్ 18, ప్రభాతవార్త



బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నిరంతరం శ్రమించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల మౌనిక అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం బాల్య వివాహాల నిరోదక చట్టం 2006పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయసు నిండని చిన్న పిల్లలకు వివాహాలు జరిపితే అనారోగ్యాల భారిన పడుతారన్నారు. సమాజంలో బాల్య వివాహాలు ఎలా జరుగుతున్నాయో వివరించారు. చిన్న పిల్లలు ఆపద సమయంలో ఉన్నప్పుడు 1098కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల, కల్పన, ఉపాధ్యాయులు రమ, సుభాషిణి, సంధ్య, సరస్వతి, స్పందన, రమశ్రీ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

దుగ్గొండి, నవంబర్ 18, ప్రభాతవార్త



ప్రమదవశాత్తు తాటిచెట్టుపై నుండి క్రిందపడి గీత కార్మికుడికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది సాంబయ్య అనే గీత కార్మికుడు రోజువారిగా తాటిచెట్టు ఎక్కడానికి ఊరు చివర ఉన్న తాటివనంకు వెళ్లారన్నారు. తాటిచెట్టు ఎక్కి గెల గీస్తున్న క్రమంలో కాలు జారి చెట్టుపై నుండి క్రింద పడ్డాడన్నారు. తోటి మిత్రులు గీత కార్మికుని వద్దకు వెళ్లి చూసే సరికి క్రిందపడి ఉన్నాడన్నారు. సాంబయ్యకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరళించారన్నారు. గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు దొనికెల సదానందంగౌడ్, కక్కెర్ల ఆనందంగౌడ్‌లు ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

నెక్కొండ, నవంబర్ 18, ప్రభాతవార్త

నెక్కొండ మండలం వాగ్యనాయక్ తండా గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బానోతు నాగరాజు అకాల మరణం చెందగా మంగళవారం మార్చురిలో వారి మృతదేహన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెద్దితో పాటు నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంపాణి,మండలం నాయకులు బక్కి కుమారస్వామి, మండల యూత్ అధ్యక్షులు మేకల వంశీ కృష్ణ యాదవ్, మాతంగి రాజు, తదితరులు ఉన్నారు.





## చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి అన్నారు స్థానిక జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్‌లో మంగళవారం డ్రగ్ అవేర్‌నెస్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి నుంచి దూరంగా ఉండాలన్నారు నేడు ఎంతోమంది యువకులు విద్యార్థులు వ్యసనాలకు బానిసలై విలువైన జీవితాన్ని కోల్పోతున్నారన్నారు. సమయం ఎంతో విలువైంది కావున విద్యార్థులు చదువులపై దృష్టి పెట్టి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ టీవీఆర్ఎన్ రెడ్డి, ప్రిన్సిపల్ డా.వి.జానకి, వైస్ ప్రిన్సిపల్ డా.పీ.శ్రీనివాస్ రావు, డీన్ ఆఫ్ అకాడెమిక్స్ డా.ఎం.డి. హమీద్ పాషా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.సందీప్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో కళాజాత

చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త




తెలంగాణ సాంస్కృతిక విభాగం వారి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు ముగ్దంపురం, లింగాపురం కోనపురం గురిజాల గ్రామాలలోని ప్రాథమిక పాఠశాల లో బాల్య వివాహాలు అరికట్టడం బాలికల్లో విద్యా చైతన్యం వంటి కార్యక్రమాల పైన సారధి నెల్లుట్ల సుమన్ టీం ఆధ్వర్యంలో కళాజాత చేపట్టారు. ఆటపాటలతో కళాబృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు యోచన తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, బరిగెల రవీందర్ గాదెపాక బాబు ,శాలిని,శ్రీలత, తాళ్లపల్లి అశోక్, పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

చెన్నారావుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈనెల 12 నుండి 19 వరకు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా వయోవృద్ధులంతా ఏకమై ఐక్యత ర్యాలీ కొనసాగించారు. వృద్ధుల సంక్షేమానికి సహకరించాలని దాతలు గాని ప్రభుత్వం గాని ముందుకు వచ్చి వృద్ధులకు చేయూత ఇవ్వాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి జున్ను తుల రాంరెడ్డి, సెక్రటరీ ములుక సాంబయ్య, ట్రెజరర్ వరంగంటి కుమారస్వామి, వరంగంటి మల్లయ్య, కృష్ణమూర్తి, కంది నారాయణరెడ్డి, నరసింహాచారి, బాబు, తోట ఆనందం, ముత్యం సాంబయ్య, అడుప్ప సత్తయ్య, గట్ల కృష్ణయ్య, ఉపేందర్, సమ్మిరెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంగట్లో ఆహార భద్రత కార్డుల అమ్మకాలు

కూపన్ల దందా...
పసర రేషన్ డీలరే ముందంజనే ఆరోపణలు..
ఫోన్ పే కొట్టాల్సిందేనని హుకుం...
ఆహార భద్రత కూపన్ల అమ్మకాల పై సివిల్ సప్లై అధికారుల మౌనం దేనికి సంకేతం..
చర్యలకు వెనకాడుతున్న సివిల్ సప్లై అధికారులు.
అధికారులకు పైసలు పంపాల్సిందే అన్నారని చెబుతున్న రేషన్ లబ్ధిదారులు..
లబ్ధిదారుల నుండి 50 వసూలు చేసిన రేషన్ డీలర్లు.




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.** పసర నాగారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రేషన్ డీలర్లు జిల్లా అధికారులే ఆహార భద్రత కూపన్లు పంపించారని, ప్రతి నెల రేషన్ బియ్యం తీసుకు వెళుతున్న లబ్ధిదారులకు తెలియపరుస్తూ లబ్ధి దారుల నుండి 30 నుంచి 50 రూపాయల వరకు వసూలు చేయడం జరిగింది. ఆహార భద్రత కూపన్ల పైసలు కూడా అధికారులకు పంపిస్తు న్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయ కునితో రేషన్ డీలర్ అనడంతో ఆ నాయకుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఈ కూపన్లు అధికారులే పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని అనుకోని అక్టోబర్ నెలలో అతను కూడా ఫోన్ పే ద్వారా రేషన్ డీలర్ కి డబ్బులు చెల్లించినట్లు విశ్వసనీయ సమాచారం.... గత సంవత్సరం క్రితం స్థానిక తహసిల్దార్ ప్రతి నెల సమావేశం లో ఆహార భద్రతకు కూపన్ల గురించి, రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కూపన్లు పంపిణీ చేస్తే చర్యలు తీసుకుంటామని ప్రతి సమావేశంలో రేషన్ డీలర్లకు సూచనలు ఇచ్చేవారని,అలాగే చరవాణి వాట్సాప్ ల ద్వారా మెసేజ్లు కూడా పంపేవారని, కూపన్ల దందా వాస్తవమేనని, ఇవి ఎవరి ద్వారా ఆహార భద్రత కూపన్లు మండలానికి వచ్చాయని, మండలంలో ఉన్న రేషన్ డీలర్లు, ఆహార భద్రత కూపన్లు తీసుకోనివారు చెరవాణిలో గత మూడు రోజుల క్రితం మాట్లాడుకున్నారని వినికిడి.... అలాగే కొంతమంది రేషన్ కూపన్ల మీద అవగాహన కలిగిన వారు సంబంధిత రేషన్ డీలర్లను అడిగితే వారితో వాగ్వివాదం జరిగిందని గ్రామంలో చర్చ నడుస్తుంది.గత పది సంవత్స రాలుగా రేషన్ షాప్ డీలర్లు ఆహార భద్రత కూపన్లను ప్రభుత్వమే పంపిణీ చేస్తుందని, పసరలో ఉన్న రేషన్ డీలర్లు లబ్ధిదారులతో అంటూ కూపన్ల పంపిణీ చేస్తున్నారని వినబడుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ బియ్యం ఉచితంగా లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులు ప్రభుత్వాలు ఎప్పుడైతే ఉచితంగా బియ్యం ఇస్తున్నారో, ఆ నాటి నుంచి రేషన్ డీలర్ల దగ్గరికి పైసలు తీసుకు వెళ్ళకుండా బియ్యం తీసు కుంటున్నారు. కావున లబ్ధిదారులకి ఆహార భద్రత కూపన్లు ప్రభుత్వమే పంపిణీ చేస్తుందని వారిని పైసలు అడగగా లబ్ధిదారులు లేవడంతో, అయినా కూడా మీ చరవాణి ద్వారా ఫోన్ పే చేసే అవకాశం ఉందని డీలర్లు ముఖం మీదనే చెప్తేస్తు న్నారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యం వలెనే ఆహార భద్రత కూపన్ల ఈ దందా కొనసాగుతుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ములుగు వార్త

## తిప్పాపురం ఆరోగ్య మహిళా కార్యక్రమం



**వెంకటాపురం, ప్రభాతవార్త.** ఆదివాసీలు నిత్యం అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్న నేపథ్యంలో ప్రజల వద్దకే వైద్యం అనే విధంగా ఎదిర మెడికల్ డాక్టర్ భవ్య వైద్య సేవలు అందిస్తున్నారు. మంగళవారం డాక్టర్ భవ్య తిప్పాపురం గ్రామంలో ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించినట్టు మీడియా కు తెలిపారు. గ్రామంలోని 59 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించామని అన్నారు. మందులు కూడా అందజేసినట్టు వివరించారు. ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు తెలిపారు. సమతుల్య మైన ఆహారం ప్రతి రోజూ మహిళలు తీసుకోవాలని తెలియజేసారు. శీతాకాలం కావడంతో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పవన్, జ్యోతి, మనోహర్, సూపర్ వైజర్ యాకమ్మా, ఏ ఎన్ ఎమ్స్, హెల్త్ అసిస్టెంట్స్ ఆశాలు పాల్గొన్నారు

# శీతాకాలం ప్రయాణంలో అప్రమత్తత పాటించాలి

**:జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్**

రహదారులపై తీవ్రమైన పొగ మంచు వలన కనుమరుగవుతున్న రహదారులు.
నిద్రలేమి రోడ్డు మధ్యలో వాహనాలు నిలిపుతున్న డ్రైవర్లు.
పొగ మంచులో వాహనాలు కనపడక ప్రమాదాలకు దారి తీస్తున్న ఘటనలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త. శీతాకాలం ప్రారంభం కావడంతో తెల్లవారుజామున రహ దారులపై పొగ మంచు కమ్ముకుంటుంది. ఈ క్రమంలో రహదారులపై ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారుతుంది. అనేకసార్లు పెద్ద ఎత్తున ప్రమాదకర ఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. డ్రైవర్లు నిద్రలేమితో వాహనాలు నడపడం, అలాగే కొంతమంది తమ వాహనాలను ప్రధాన రహదారులపై ఎలాంటి లైట్లు లేదా రిఫ్లెక్టివ్ గుర్తులు లేకుండా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగు తున్నాయి. ఇటీవలి ఘటనలను పరిశీ లించినప్పుడు ఇవే ప్రధాన కారణాలుగా బయటపడ్డాయి. ఈ క్రమంలో శీతాకాలం ప్రయాణం లో వాహనదారులు ప్రజలు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్ పలు సూచనలు చేశారు.**

### పొగ మంచుతో కూడిన వాతావరణంలో డ్రైవర్లు పాటించవలసిన జాగ్రత్తలు.

1. అవసరం లేని ప్రయాణాలు మానుకోండి: పొగ మంచు అత్యధికంగా ఉన్న సమయాల్లో (ఉ. 4 గంటల నుండి 8 గంటల వరకు, రా. 10 గంటల తరువాత) ప్రయాణాలను వీలైనంత వరకు తగ్గించాలి. 2. హెడ్‌లైట్లు తప్పనిసరిగా లో బీమ్‌లో ఉంచాలి: హై బీమ్ పొగ మంచులో ప్రతిబింబించి మరోవైపు మనముందున్న రహదారిని కనబడకుండా చేస్తుంది. 3. ఫాగ్ లైట్లు ఉంటే వాటిని ఉపయోగించాలి: ఇవి రహదారికి తక్కువ ఎత్తులో వెలుగునిస్తూ ముందున్న భాగాన్ని స్పష్టంగా కనిపించేలా చేస్తాయి. 4. సేఫ్టీ డిస్టెన్స్ పాటించాలి: ముందున్న వాహనం నుండి సాధారణ కంటే మూడు రెట్లు ఎక్కువ దూరం పాటించాలి. 5. ఆకస్మిక బ్రేకులు వేయకుండా ఉండాలి. బదులుగా నెమ్మదిగా, తక్కువ వేగంతో డ్రైవింగ్ చేయాలి. 6. స్టే ఇన్ లైన్ డ్రైవింగ్: రోడ్ మార్కింగ్ లైన్స్ కనబడకపోయినా రహదారి అంచులను అనుసరిస్తూ డ్రైవింగ్ చేయాలి. 7. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే హజార్డ్ లైట్లు ఆన్ చేయాలి: ప్రయాణ సమయంలో నిరంతరం హజార్డ్ లైట్లు ఆన్ చేయడం ఇతర డ్రైవర్లను గందరగోళానికి గురిచేస్తుంది. నిద్రలేమితో ప్రమాదకరం. 1. నిద్రపోకుండా వాహనం నడవడం అత్యంత ప్రమాదకరం, ఇది మద్యం సేవించి డ్రైవింగ్ చేసినంత ప్రమాదకరం. 2. రాత్రిపూట దీర్ఘదూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు ప్రతి 2 గంటలకు 10 నిమిషాలు తప్పనిసరిగా విరామం తీసుకోవాలి. 3. తీవ్రమైన అలసట, కళ్లెదురుగా మసకగా కనిపించడం, తరచుగా ఆవులించటలు – ఇవి నిద్రలేమికి సంకేతాలు. ఈ పరిస్థితుల్లో వెంటనే వాహనాన్ని ఆపి విశ్రాంతి తీసుకోవాలి.



### రహదారులపై వాహనాలు నిలిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు.

1. ప్రధాన రహదారుల మధ్యలో వాహనాలు పార్క్ చేయరాదు. 2. అత్యవసరమైనప్పుడు రహదారి అంచున పార్క్ చేసి, !! హజార్డ్ లైట్లు ఆన్ చేయాలి !! వాహనం వెనుక భాగంలో ప్రతిబింబించే ట్రైయాంగిల్ ను కనీసం 20-30 మీటర్ల దూరంలో ఉంచాలి. 3. రాత్రిపూట లేదా పొగ మంచు కురిసే సమయంలో రిఫ్లెక్టివ్ టేపులు, స్టిక్కర్లు ఉన్న వాహనాలు ప్రమాదాన్ని తీవ్రంగా తగ్గిస్తాయి.

### పాదచారులు, బైక్ రైడర్లకు సూచనలు.

1. రాత్రి సమయంలో నల్లటి బట్టలు ధరించడం మానుకోండి. వేరే వాహనాలకు కనిపించడంలో ఇబ్బంది కలుగుతుంది. 2. బైక్‌లపై రిఫ్లెక్టివ్ జాకెట్లు, హెల్మెట్ పై రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉపయోగించాలి. 3. రహదారిని దాటేటప్పుడు రెండు వైపులా జాగ్రత్తగా పరిశీలించి దాటండి, ఆకస్మికంగా రోడ్డుపైకి రావద్దు.

### జిల్లా పోలీసులు తీసుకుంటున్న చర్యలు. !!

జిల్లాలోని ప్రధాన రహదారులపై రాత్రి ప్రత్యేక నైట్ పెట్రోలింగ్ బృందాలను నియమిస్తున్నారు. !! పొగ మంచు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నియంత్రణ చర్యలు చేపడు తున్నారు. !! ప్రమాదకర ప్రదేశాల్లో స్పీడ్ కంట్రోల్ డ్రైవ్స్, డ్రంక్ !! డ్రైవ్, ఓవర్‌స్పీడ్ చెక్కింగ్ మరింత ముమ్మరం చేయబడుతున్నాయి. !! రహదారిపై నిలిచిన, చెడిపోయిన వాహనాలను వెంటనే తొలగించే చర్యలు తీసుకోమని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు.

### సమగ్ర ప్రజల బాధ్యతాయుతమైన సహకారం కీలకం.

పోలీసులు చేపడుతున్న చర్యలతో పాటు ప్రజల సహకారం అత్యంత కీలకం. ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. శీతాకాలం మొత్తం ఈ సూచనలు కచ్చితంగా పాటించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నామని అని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్ తెలిపారు.


## శీతాకాలంలో అప్రమత్తంగా ప్రయాణం చెయ్యండి

**ప్రభాత వార్త వాజేడు** శీతాకాలం కారణంగా తెల్లవారుజామున సాయంత్రం రహదారులపై దట్టమైన పొగమంచు ఏర్పడుతున్నందున వాహనదారులు అత్యంత జాగ్రత్తలు పాటించాలని మండలం లోని పేరూరు, వాజేడు పోలీస్ స్టేషన్ ఎస్సై లు కృష్ణప్రసాద్, సతీష్ లు సూచించారు. పొగమంచు ప్రభావంతో దృశ్యమానం తగ్గిపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల అవకాశాలు పెరుగుతాయని ఆయన తెలిపారు. ప్రత్యేకంగా ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకు, అలాగే రాత్రి 10 గంటల తర్వాత అత్యవసరం లేని ప్రయాణాలు నివారించాల్సిందిగా సూచించారు. వాహనాలకు హైబీం లైట్లు, ఫాగ్ లాంపులు తప్పనిసరిగా ఉపయోగిం చాలని ఎస్సై పేర్కొన్నారు. ప్రధాన రహదారుల మధ్యలో వాహనాలను పార్క్ చేయకుండా, అత్యవసర పరిస్థితుల్లో రహదారి అంచున పార్కింగ్ చేసి, పార్కింగ్–హజార్డ్ లైట్లు ఆన్ చేయాలని సూచించారు. ముందున్న వాహనం నుండి సాధారణ దూరం కన్నా మూడు రెట్లు ఎక్కువ సేఫ్టీ డిస్టెన్స్ పాటించాలన్నారు. రహదారి దాటేటప్పుడు రెండు వైపులా పరిశీలించి దాటాలని, ఆకస్మికంగా రోడ్డుపైకి రావద్దని ప్రజలకు సూచించారు. శీతాకాలం పొగమంచు సమయంలో అందరూ అత్యంత అప్రమత్తతతో ప్రయాణించి, క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని ఎస్సై లు ప్రజలకు దృఢంగా సూచించారు.

## భద్రాచలం నుండి వస్తున్న ఇసుక లారీలు నిలిపివేత

**ఆలుబాక గ్రామస్థుల నిరసన.**

**వెంకటాపురం, ప్రభాతవార్త.** భద్రాచలం నుండి వస్తున్న ఇసుక లారీలను నిలిపివేయాలని ఆలుబాక గ్రామస్తులు నిరసన తెలిపారు. ఆలు బాక గ్రామస్తుల నిరసనతో కిలోమీటర్ మేరకు లారీలు నిలిచిపోయాయి. ఈ నిరసన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు,సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు పాల్గొని మద్దతు ప్రకటించారు.ప్రజల కనీస అవసరాలు పట్టించుకోవడంలో అధికారులు వైఫల్యం చెందారని ఆలుబాక గ్రామస్థులు వాపోయారు.



రోడ్లపై ఇరువైపులా వంట పొలాలు నాశనం అవుతున్నాయన్నారు. భద్రాచలం నుండి వస్తున్న ఇసుక లారీలతో రోడ్లు తీవ్రంగా దెబ్బ తిన్నాయన్నారు.ప్రజలు అనారోగ్యం పాలవుతున్నట్లు తెలిపారు.ఇప్పటికీ అయిన భద్రాచలం నుండి వచ్చే ఇసుక లారీలు భద్రాద్రి కొత్తగూడెం వైపు మళ్లించి రోడ్లు,ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వ అధికారులను నాయకులు కోరారు.

# హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 18:**
రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జాతీయ మాల మహానాడు ములుగు జిల్లా నాయకులు కాళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందనీ, మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే



అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు, రాష్ట్ర నాయకులు మాదరి రామయ్య వేల్పుల సమ్మక్క మాదరి రాంబాబు సూడిది లక్ష్మీ నరసయ్య పెంచికల లక్ష్మీనారాయణ మాదరి మధు మాదరి రాంబాబు దాసరి కుష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎస్సై చల్ల రాజు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** పాఠశాల విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. మంగళవారం జవహర్ నగర్ మోడల్ స్కూల్లో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలు సేవించడం గాని, అమ్మటం గానీ, చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో ఎవరైనా అల్లరి, తుంటరి చేష్టలకు పాల్పడితే తమకు సమాచారం అందించి సహకరించాలన్నారు. వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థినిలు ఎవరు కూడా భయపడకుండా చదువుపై దృష్టి పెట్టి తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు నడుచుకోవాలని సూచించారు. జవహర్ నగర్ పాఠశాల పరిధిలో ఇప్పటినుండి పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

# మా పట్టా భూములు కాపాడండి సారూ?

**మా పట్టా భూములలో అక్రమ ఇసుక తవ్వకాలు.**





**మంగపేట నవంబర్18, ప్రభాతవార్త.**మంగపేట మండలంలోని రమణక్కపేట రెవిన్యూ గ్రామం పరిధిలో మా పూర్వం నుంచి వారసత్వంగా సంక్రమించిన భూములలో రమణక్కపేట గిరిజన సొసైటీ అయిన కొమరం భీమ్ ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ 125 /టీఎం రమణక్కపేట వారు గవర్నమెంట్ వారు సూచించినటువంటి పరిధిలో కాకుండా మా పట్టా భూములలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు ఇదేంటి అని మా రైతుల అందరం కలిసి అడగడానికి వెళ్తే మాపై దాడులకు పాల్పడి ఇబ్బందులకు గురి చేస్తున్నారు గవర్నమెంట్ వారు ఇచ్చినటువంటి పరిధిలో కాకుండా మా పట్టా భూములలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి గవర్నమెంట్ వారు రమణక్కపేటలో గిరిజన కుటుంబాలతో పాటు అన్ని కులాలకు సంబంధించిన కుటుంబాలు కూడా పని కల్పించాలని ఉద్దేశంతో లేబర్ తో ట్రాక్టర్ లో నింపి ఇసుకని స్టాక్ పాయింట్ లో పోసి స్టాక్ పాయింట్ నుండి టీజీఎండీసీ వారు వ్యాపార లావాదేవీలు జరుపుకునే విధంగా పర్మిషన్ ఇస్తే అట్టి పర్మిషన్లని లెక్కచేయకుండా వాళ్ల ఇష్టానుసారంగా పెద్దపెద్ద యంత్రాలతో మా పట్టా భూములలో ఇసుక 30 40 అడుగుల లోతుతో బారి భారీ నుంచి అతి భారీ యంత్రాలతో ఇసుక తీస్తున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకుండా పూర్వం నుంచి మాకు వారసత్వంగా సంక్రమించిన భూములు మాకు కాకుండా పోతే మా వంద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వాటిల్లుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకొని గవర్నమెంట్ వారు అన్ని డిపార్ట్మెంట్ల వారు సర్వేలు చేసినటువంటి పరిధిలోనే ఇసుక తవ్వకాలు జరపాలని మేమందరం కోరుచున్నాము రమణక్కపేట భూములు కోల్పోతున్న రైతులు ఇట్టి కార్యక్రమంలో చింతల పెల్లి సాంబశివరావు. పెద్ద బోయిన ముకుంద రావు . మునిగల కృష్ణమూర్తి. కంపేర్ల దయాకర్. మంచెర్ల నరహరి. మాచర్ల చందర్రావు, తోకల జోజబాబు, గుమ్మల శ్రీనివాసరావు. తోకల పెద్దబాబు వారిని అడ్డుకున్నారు.

# గ్రామసభ ద్వారా మెట్లకు అవకాశం కల్పించాలి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



గ్రామసభ నిర్వహించి సభ ఆమోదం మేరకు మెట్లకు అవకాశం కల్పించాలని మండలంలోని ఇంచెన్చెరువు పల్లి గ్రామస్తులు కోరారు. మంగళవారం ఎంపీడీవో రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఏండ్ల తరబడి కూలీలుగా పనిచేస్తున్నామని మమ్ములను కాదని పథకానికి సంబంధం లేని ఇతరులను మెట్లుగా అవకాశం ఇవ్వరాదని వారు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కామ కృష్ణమూర్తి, ఉప్పునూతుల మహేందర్, నునావత్ పృద్వి, చిన్నరాజు, కామ అశోక్, ఆగే రాజు, తదితరులు ఉన్నారు

# నషా ముక్త్ భారత్ అభియాన్ సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 18:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మంగళవారంమాదకద్రవ్యాల ప్రతిభంధక విభాగం ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ స్థాపించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కమిషనరేట్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు"మాదక ద్రవ్యాల నిరోధకంపై విద్యార్థులు మరియు అధ్యాపకులచే సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమంను నిర్వహించారు" ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక అధ్యక్షత వహించగా రిసోర్స్ పర్సెన్స్ గా ఎ.శ్రీనివాస్ (సి ఐ) మరియు రాజేష్ కుమార్(ఎస్ ఐ), టి వి.సూరి(ఎస్ ఐ మంగపేట), బాలుర హాస్టల్ వార్డెన్ వెంకటేష్, హాజరై



మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో యాంటీ డ్రగ్స్ సెల్ కన్వీనర్ సి హెచ్ .వెంకటయ్య, కనీస్ ఫాతిమా, సంపత్,రమేష్, రాజశేఖర్ భావన, శ్రీధర్, భాస్కర్, భారతి, శ్రీకాంత్ అధ్యాపకేతర బృందం, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సహకారంతో బడి బాట పట్టిన విద్యార్థులు



**మంగపేట నవంబర్18, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని ముక్కిడి పోషమ్మ గుడి సమీపంలో దగ్గర ఉన్న పోషమ్మగూడెం లో దాదాపు 20 మంది విద్యార్థులు ఉన్నారు. అక్కడ పాఠశాల లేక పోవడంతో విద్యార్థులు ఇంటి వద్దనే ఉంటున్నారు.. కోమటిపల్లి ప్రధాన ఉపాధ్యాయులు సారయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అందరు ఏం ఇఓ మేనక కాంప్లెక్స్ హెచ్ ఎం గడ్డి శ్రీనివాస్ సహకారం తో ఇవ్వాళ ఉదయం ఆటో ఏర్పాటు చేసి విద్యార్థులు అందరిని కోమటిపల్లి పాఠశాల లో చేర్పించారు. ఈ సందర్భంగా ఎంఇఓ ఉపాధ్యాయులను అభినందించారు. కాంప్లెక్స్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆటో ఏర్పాటు చేయడం సంతోషం అని గ్రామస్తులు విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించు కోవాలని కోరారు..గ్రామస్తులు అందరు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారు ఈ కార్యక్రమంలో మేనక కాంప్లెక్స్ శ్రీనివాస్ కోమటిపల్లి హెచ్ఎం సారయ్య ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పొగ మంచుతో అప్రమత్తంగా ఉండాలి

**: ఎస్ఐ తిరుపతి**




**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త** పొగ మంచుతో వాహనదారులు అప్రమతంగా ఉండాలని ఎస్ఐ కొప్పుల తిరుపతి అన్నారు. వాహనదారులు ఉదయం నాలుగు గంటల సమీపంలో మంచు రోడ్లపై విపరీతంగా కురుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాటా డుతూ, శీతాకాలంలో మండలంలోని వాతావరణ పరిస్థితులు దృష్ట్యా తెల్లవారు జామున మరియు సాయంత్రం రహదారులపై దట్టమైన పొగ మంచు ఏర్పడుతుంది. కావుపొగ మంచుతో కూడిన వాతావరణం లో ప్రయాణించడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఉదయం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు రాత్రి 10 గంటల తర్వాత అవసరం లేని ప్రయాణాలు చేయవద్దని, వాహనాలకు హై భీం లైటింగ్ మరియు ఫాగ్ లాంప్స్ తప్పనిసరిగా ఉపయోగించాలని, వాహనదారులు ప్రధాన రహదారుల మధ్యలో పార్కింగ్ చేయవద్దని అత్యవసరమైనప్పుడు రహదారి అంచున పార్కింగ్ చేసి పార్కింగ్ మరియు హజార్డ్ లైట్లు ఆన్ చేయాలని అన్నారు.ముందున్న వాహనం నుండి సాధారణం కంటే మూడు రెట్లు ఎక్కువ దూరం (సేఫ్టీ డిస్టెన్స్) పాటించాలి. రహదారి దాటేటప్పుడు రెండు వైపులా పరిశీలించి దాటండి ఆకస్మికంగా రోడ్డుపై రావద్దు.కావున శీతకాలంలో పొగ మంచుతో కూడిన వాతావరణం లో రహదారులపై ప్రయాణించేటప్పుడు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కొప్పుల తిరుపతి ప్రకటనలో తెలిపారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

*నవంబర్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్150 ఐక్యత పాదయాత్రను నిర్వహించారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పూలమాలవేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ గారు జెండా ఊపి పాద యాత్రను ప్రారంభించడం జరిగింది. ఐక్యత పాదయాత్ర కేడీసీ కాలేజ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై పోలీస్ కమిషనరేట్ మీదుగా అంబేద్కర్ సర్కిల్,




కాళోజి కూడలి, ఏకశిలా పార్క్, బాలాసముద్రం, హనుమకొండ బస్ స్టేషన్ మార్గం నుండి తిరిగి కేడిసి కాలేజ్ గ్రౌండ్స్ కు చేరింది. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్, కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కాకతీయ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్, కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్స్వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ ఇస్తారి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ అప్పయ్య, ప్రభుత్వం చే నామినేట్ అయిన మెంబర్స్ జయంత్ లాల్, సాంద్ర మధు, తీగల భరత్, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి నుండి 10 టి, 4 ఎయిర్, 1 సి టి ఆర్, 8గి బెటాలియన్స్, అలాగే మెప్మా మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 2000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో చట్టబద్ధమైన రిజర్వేషన్లే కల్పించాలి

### బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు

*నవంబర్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతనే స్థానిక ఎన్నికలకు వెళ్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పాత రిజర్వేషన్ల ప్రకారమే 50 శాతం పరిమితితో గ్రామపంచాయతీ ఎన్నికలకి వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం వలన బీసీలకు అన్యాయం జరుగుతుందని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయబడినారు. రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో కాళోజి విగ్రహం వద్ద నిరసన తెలిపిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇవ్వటం అంటే బీసీలను మరొకసారి మోసం చేయటమే అనే అభిప్రాయబడినారు. బీసీ ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎదునూరి రాజమోళి మాట్లాడుతూ చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేనప్పుడు జనాభా దామాషా ప్రకారం గా బీసీలకు 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. బీసీ జాక్ జిల్లా కన్వీనర్ ధారబోయిన సతీష్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ



42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు రిజర్వేషన్లను 23 శాతానికే పరిమితం చేయటం వలన బీసీలు 2428 గ్రామపంచాయతీలను కోల్పోతున్నారు. ఇప్పటికే భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థలలో బీసీలకు పార్టీపరంగా 50 శాతం రిజర్వేషన్లు హామీ ఇస్తే అధికార కాంగ్రెస్ పార్టీ 42 శాతం ఇస్తామని మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీసీ నాయకురాలు పద్మజా దేవి మాట్లాడుతూ రిజర్వేషన్ల పట్ల బీఆర్ఎస్ కూడా తన వైఖరి వెల్లడి చేయాలని డిమాండ్ చేసినారు. ఈ నిరసన కార్యక్రమంలో బిసి నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్, కెడల ప్రసాద్, కృష్ణ కుమార్, సుధాకర్ ముదిరాజ్, గుండు రాజు, తిరుపతి, సనత్, రాజు యాదవ్, ఆకుల విజయ, శివ, హైమావతి, రాము, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.


## హనుమకొండ బస్టాండ్ వద్ద ఆక్రమణ కూల్చివేతలు

### టెండర్ అయిపోయినా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాన్ షాప్ బేకరీలు
### ప్రయాణికుల సౌకర్యం, రక్షణ కోసమే కూల్చివేతలు
### ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను



*నవంబర్ 18, ప్రభాతవార్త,*

హన్మకొండ టౌన్ :ఆర్టీసీ నిబంధనలకు విరుద్ధంగా టెండర్ పిరియడ్ అయిపోయినా నడుపుతున్న పాన్ షాప్ బేకరీ లను ఆర్టీసీ అధికారులు పోలీసుల సహాయంతో మంగళవారం తొలగించారు. వివరాల్లోకి వెళితే బి. ఇందిరా, డాటర్ ఆఫ్ సాంబయ్య అనే మహిళ 21 8 2019 నుండి 20 8 2024 వరకు పాన్ షాప్ ను 26 7 2019 నుండి 25 7 2024 వరకు బేకరీని ఐదు సంవత్సరాల అగ్రిమెంట్ కొరకు తీసుకోవడం జరిగింది. అట్టి అగ్రిమెంట్ ఆగస్టు 20 2024న పాన్ షాప్, 25 7 2024న బేకరీ టెండర్ అయిపోవడంతో ఆర్టీసీ అధికారులు ఖాళీ చేయమని కోరగా బి. ఇందిర కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకురావడం జరిగింది. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వడంతో ఆర్టీసీ అధికారులు ఏం చేయలేక కోర్టు ఆర్డర్ గౌరవిస్తూ ఒక సంవత్సరం పాటు తిరిగి కొనసాగువిధంగా ఆర్డర్ ఇచ్చారు. ఆ సమయం కూడా అయిపోవడంతో తిరిగి ఖాళీ చేయమనగా సదరు టెండర్ వ్యక్తి బి. ఇందిరను కోరగా కాళీ చేస్తానంటూ చిన్న చిన్న సామాన్లు ఆ షాప్ లో పెట్టుకుని తాళం వేసుకొని వెళ్లిపోయింది. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన సామాన్లు షాప్ నుంచి తీయకపోవడంతో చేసేదేమీ లేక తప్పనిసరి పరిస్థితిలో ఆర్టీసీ అధికారులు పోలీసు వారి సహాయంతో మంగళవారం అట్టి స్థలంలో కట్టిన గోడలను తొలగించడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను ను ప్రభాతవార్త వివరణ అడుగగా ప్రయాణికులు ఆ స్థలం నుంచి బస్టాండ్ లోకి రావడం వల్ల స్థలం ఇరుకైపోయి అనేక ఇబ్బందులు పడుతున్నారని, మహాలక్ష్మి పథకం వల్ల రద్దీ పెరగడంతో అక్కడ రెండు ప్రమాదాలు జరిగాయని ఇద్దరు వ్యక్తులు చనిపోయారని, అంతేకాక డ్రైవర్లు కూడా మూలమనుపు నుండి అటు రావడం వల్ల విజన్ సరిగా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, దానిని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ ఆదాయం కంటే ప్రయాణికుల రక్షణ ముఖ్యమని ఆ ప్రాంతంలో టూ వీలర్స్ పై, మరియు ఆటోలపై సమీపం వరకు వచ్చే ప్రయాణికులకు అసౌకర్యంగా, ప్రమాదకరంగా ఉంటుందని అందుకే ఆర్టీసీ ఆదాయం కంటే ప్రయాణికుల సౌకర్యం, రక్షణ ముఖ్యమని తలచి కూల్చివేత తప్పలేదని అన్నారు. టెండర్ సమయం అయిపోయిన ఖాళీ చేయమని అనేకసార్లు నోటీసులు ఇచ్చి విజ్ఞప్తి చేసిన వినకపోవడంతో పోలీస్ సహకారతో పాన్ షాప్, బేకరీ స్థలంలో కట్టిన గోడలను తొలగించామని అన్నారు. కేవలం ప్రయాణికుల సౌకర్యం కోసమే బేకరీ, పాన్ షాప్ లలో కట్టిన గోడలను తొలగించి ఆర్టీసీకి నష్టం వచ్చినా లీజు వదులుకున్నామని, ప్రయాణికుల సౌకర్యం, ప్రయాణికుల రక్షణ మా కర్తవమని అన్నారు. ఆర్టీసీ స్థలాన్ని ప్రయాణికుల సౌకర్యం కోసం తొలగించే సమయంలో సదరు టెండర్ వ్యక్తి బి. ఇందిర బంధువైన బుడిగ శ్రీనివాస్ టీవీ 5 కెమెరామెన్ మాపై తీవ్రమైన పదజాలంతో దుర్భాషలాడాలని అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరుతామని అన్నారు.






## డిస్కస్ త్రో లో జాతీయ స్థాయికి ఎంపికైన మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి

*నవంబర్ 18 కాజీపేట్ మండల్ (ప్రభాతవార్త),*



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లోనిర్వహించినటువంటి 69 అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 202526 లో హనుమకొండ జిల్లాకు చెందిన కాజీపేట మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఈనెల14 నుండి16 నవంబర్ వరకు సికింద్రాబాద్ జింఖానా గ మైదానంలో నిర్వహించినటువంటి 69 వ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో కాజీపేట మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కి చెందిన శ్రీరాముల వరుణ్ అథ్లెటిక్స్ డిస్కస్ త్రో లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించాడు. సికింద్రాబాద్ లో జరిగినటువంటి అండర్ 17 డిస్కస్ త్రో పోటీలలో మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. వరుణ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల ప్రధానోపాధ్యాయులు తనుగుల శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఇటి డాక్టర్ సోమనసర్సయ్య సముద్రాల పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 18*

రాయపర్తి మండలంలోని రాయపర్తి గ్రామంలో ఇటీవల మరణించిన గ్రామ సీనియర్ నాయకులు మచ్చ అశోక్, గ్రామ మహిళ ఆకారపు కమలమ్మ, బండారి రమ కుటుంబాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మండల నాయకులు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్‌లో హోమ్ హెల్త్‌కేర్ సేవలను విస్తరించిన మెడికవర్ హాస్పిటల్స్

*ప్రభాతవార్త సుబేదారి:*

మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ తమ సమగ్ర హోం హెల్త్‌కేర్ సర్వీసులను మరింత ప్రజలకు చేరువ చేయడానికి రూపొందించిన కొత్త సృజనాత్మక ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ క్రియేటివ్‌లో కుటుంబం ఆధారంగా రూపొందించిన విజువల్ థీమ్ ఉండి, సౌకర్యం, భద్రత, నమ్మకమైన వైద్య సేవలను ప్రతిబింబిస్తుంది. ప్రతి ఇంటికి ఆరోగ్య సేవలను అందించాలనే మెడికవర్ లక్ష్యాన్ని ఈ ప్రచారం స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ సేవల్లో శాంపిల్ కలెక్షన్, నర్సింగ్ కేర్, అటెండెంట్/కేర్‌టేకర్ సపోర్ట్, ఫిజియోథెరపీ, డాక్టర్ విజిట్, మెడిసిన్ డెలివరీ, టెలి కన్సల్టేషన్ మరియు పూర్తి హెల్త్ చెకప్ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా వయోవృద్ధులు, కదలికలు పరిమితమైన వారు, బిజీగా ఉండే కుటుంబాలు మరియు ఇంట్లోనే భద్రంగా చికిత్స పొందదలచుకునే వారికి ఈ సేవలు ఎంతో సాయం చేస్తాయి."హాసిల్‌ఫ్రీ మెడికల్ సపోర్ట్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, ఒక ఫోన్ కాల్‌తోనే హాస్పిటల్‌క్వాలిటీ సేవలు ఇంటి వద్ద అందించడమే మెడికవర్ హోం హెల్త్‌కేర్ ప్రత్యేకత" అని ఈ క్రియేటివ్ తెలియజేస్తుంది. వరంగల్‌లో పేషెంట్‌సెంట్రిక్ ఆరోగ్య సేవలలో మెడికవర్ ముందంజలో ఉన్నదనే సందేశాన్ని ప్రచారం బలపరుస్తుంది. సమాజానికి మరింత దగ్గరగా ఉండే విధంగా, అనుకూలత, సౌకర్యం, కరుణాతో కూడిన ఆరోగ్య సేవలను అందించడంలో మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ తమ కట్టుబాటును ఈ క్యాంపెయిన్ పునరుద్ఘాటిస్తోంది.

# డ్రగ్స్ మహమ్మారీ, ర్యాగింగ్ జోలికి పోవద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ క్రైం నవంబర్ 18 ప్రభాతవార్త**




యువత ర్యాగింగ్, మత్తు పదార్థాల జోలికి పోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ మెడికల్ విద్యార్థులకు సూచించారు. ఈ ఏడాది వరంగల్ మెడికల్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన యం. బి. బి.ఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సు కు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో దేశం నలుమూలల నుండి వరంగల్ నగరంలో వైద్య విద్యను అభ్యసించేందుకు వచ్చిన విద్యార్థులకు వరంగల్ నగరం సాధరంగా ఆహ్వానం పలుకుతోంది. జూనియర్, సీనియర్ల మధ్య స్నేహ పూర్వకమైన వుండాలని, జూనియర్లకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శకులు నిలిచి, జూనియర్ విద్యార్థుల విద్యాభివృద్ధిలో సహకారం అందించుకోవాలని అన్నారు. ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడితే చట్టం తనపని తాను చేసుకుంటు పోతుందని ముఖ్యంగా ర్యాగింగ్ కు పాల్పడితే ఆరు నెలల నుండి జీవిత కాలం జైలుశిక్ష పడవచ్చని. విద్యార్థులు ఇలాంటి చర్యలకు పాల్పడితే విద్యార్థులపై నమోదయ్యే కేసుల కారణంగా భవిష్యత్తులో ఎన్నో సమస్యలు ఎదురుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే కాలేజీ యాజమాన్యంకు లేదా స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యం ఉంచుతామని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో నేర గాళ్ళు టెక్నాలజీతో నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు, ఈమెయిల్ కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం వుండాలని అన్నారు. తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానం గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని సూచించారు. అనంతరం ర్యాగింగ్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సీపీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు వాల్ పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, వరంగల్ ఏ. ఎస్పీ శుభం నాగ్, నార్కోటిక్, సైబర్ విభాగాలకు చెందిన డి.ఎస్పీలు, రమేష్, గిరికుమార్, కె. యం. సి ప్రిన్సిపాల్ డా. సంధ్యారాణి, యం. జి. యం సూపరింటెండెంట్ డా. హరిచంద్ర రెడ్డి మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## వంగర పోలీసు కు పదోన్నతి

**భీమదేవరపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త:**




మాజీ ప్రధాని పివి స్వగ్రామ వంగర పోలీస్టేషన్లో పోలీసు కు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి పొందారు. వంగర పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న 1998 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ కూన యాదగిరి గత 26 సంవత్సరాల గా వివిధ పోలీస్ స్టేషన్లో సేవలందిస్తూ ప్రజల మన్నలి పొంది వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చే పదోన్నతి గౌరవాన్ని అందుకున్నారు. వంగర ఎస్సై దివ్య పోలీస్ సిబ్బంది, అభినందనలు తెలిపారు

## విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

**భీమదేవరపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త:**




భీమదేవరపల్లి హైస్కూల్ విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు. మంగళవారం రోజున మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ సునీత రాణి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ హాజరై భీమదేవరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సంయుక్తంగాపంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ జన్మదిన పురస్కరించుకొని మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఊస కోయిల కిషన్, పోడేటి బిక్షపతి, శనిగరపుఐలయ్య, బొల్లంపల్లి శ్యామ్, దాట్ల మధుకర్, తాల్లపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు

## నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాలు

**వరంగల్ సిటీ నవంబర్ 18 ప్రభాతవార్త**




నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాలు సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్ నరేంద్రనగర్ లో జిల్లాస్థాయిలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిత్యహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ వరంగల్ జి సంధ్యారాణి పాల్గొని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి దిశగా కృషి చేయాలని, మత్తు పదార్థాలు తెలియకుండానే విద్యార్థుల జీవితంలోకి చొక్కెట్ల, అనేక రూపాలలో వస్తున్నాయని వాటి నుంచి చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల అనారోగ్య సమస్యలతో పాటు కుటుంబంలో సమస్యలు చివరికి జీవితమే లేకుండా పోతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద ఎంతో నమ్మకంతో తాము పడ్డ కష్టాలు తమ పిల్లలు పడకూడదని ఇంత కష్టం ఉన్నా సరే విద్యార్థులను చదువుకోడానికి పంపిస్తున్నారని, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. నార్కోటిక్ డిపార్ట్మెంట్ నుంచి ఇన్స్పెక్టర్ రవీందర్ హాజరై విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డ్రగ్స్ యొక్క రకాలు వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలు యువత ఏ విధంగా డ్రగ్స్ వల్ల తమ జీవితాలను కోల్పోతున్నదని కొన్ని కేసుల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని బి. రాజమణి ఎమ్మార్వో శ్రీకాంత్, అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుక , మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పావని, అనిరుద్, హేమలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీ ఓల అవగాహన

**భీమదేవరపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త:**



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో నూతన ఎంపీ వోలు అవగాహన లో పాల్గొన్నారు. మంగళవారం రోజున హన్మకొండ డిపిఒ రమాకాంత్ఆదేశాల మేరకు డి ఎల్ పి ఓ రవిబాబు ఆధ్వర్యంలో గ్రూప్ 2 లో ఎంపికైన నూతన ఎంపీ వోలు ముల్కనూర్ గ్రామ అభివృద్ధి పనులపై, గ్రామపంచాయతీ పనితీరు రికార్డుల పరిశీలన, అవగాహన పంచాయత్ సెక్రెటరీ జనగాం పూర్ణచందర్ అవగాహన కల్పించారు. నూతన ఎంపీ ఓలు అయినా మార్గవి రెడ్డి, యోగిత పాల్గొన్నారు

## అధికార పార్టీలు కుర్చీల కోసమే కొట్లాట: సిపిఐ

**భీమదేవరపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త:**

కేంద్ర రాష్ట్ర అధికార పార్టీలు కుర్చీల కోసమే కొట్లాడుతున్నాయని సిపిఐ నాయకులుఆగ్రహ వ్యక్తం చేశారు. మంగళవారం రోజున సిపిఐ 100 సంవత్సరాలఆవిర్భావ సందర్భంగా ప్రచార జాత ముల్కనూర్ ఎల్లమ్మ దేవాలయం మీదుగా అంబేద్కర్ కూడలి వద్దకు కమ్యూనిస్టు కళాబృందాలు సిపిఐ కార్యకర్తలు ప్రజలు డప్పుల సప్పుతో కళాబృందాల ఆటల పాటలతో చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కేంద్ర రాష్ట్ర కౌన్సిల్స్ మెంబర్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమరం భీమ్ సమాధి తోడేఘాట్ నుండి ప్రారంభమైన మన జాత భద్రాచలం ఖమ్మం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడినప్పుడు సిపిఐ అని వందల సంవత్సరాల్లో చాలా పార్టీలు పుట్టుకొచ్చి తెర మార్గం అయ్యాయని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీలు కుర్చీల కోసమే కొట్లాడే పార్టీలని ఎద్దేవా చేశారు. సిపిఐ పార్టీ పేద ప్రజల కోసం కొట్లాడే పార్టీ అని, 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేటికీ మనదేశంలో ఆరుకోట్ల మంది చిన్నపిల్లలు బాల కార్మికులుగా ఉన్నారని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని ప్రైవేట్ విద్యను ప్రోత్సహించకుండా ఉండాలని హితవు పలికారు. ప్రైవేట్ విద్య ద్వారా కోట్ల రూపాయల దోచుకుంటున్నాయని ఒక వ్యాపారమైందని పుట్టిన ప్రతివాడికి సమానంగా ప్రభుత్వ విద్య అందించాలని, నిరుద్యోగులకు యువతకు ఉద్యోగాలు కల్పించాలని కొట్లాడిన పార్టీ సిపిఐ అని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కొట్లాడిన ఎర్రజెండా పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మార్పాఖా అనిల్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కార్యదర్శి కార్య బిక్షపతి నేదునూరు జ్యోతి కరుణాకర్ తోట బిక్షపతి ఎల్లేష్ సదా లక్ష్మీ ౖ ఉత్కూరి రాములు సంతోష్ లక్ష్మణ్ ఆదరి రమేష్ మంచాల రమ బూడ బాలరాజు రావుల తిరుపతి మంచ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయికి ఎంపికైన కాటారం ఉన్నత పాఠశాల విద్యార్థినీలు

### -అభినందించిన ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర

**కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఇల్లందు క్లబ్ లో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి యువజన క్రీడా ఉత్సవాలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం బాలికలు విజ్ఞ జా బృందం ఎంపిక కావడం జరిగింది. మారుమూల ప్రాంతం కాటారం నుంచి వెలికి తీసినటువంటి మట్టిలో మాణిక్యాలు బాలికలను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, యువజన విభాగం నిర్వాహకులు చిర్ర రఘు సార్, సైన్స్ విభాగం బర్ల స్వామి, కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య బాలికలను అభినందించి మెమెంటోలతో సత్కరించారు. వీరిని మండల విద్యాధికారిణి శ్రీదేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమలింగం, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, గైడ్ టీచరుగా వ్యవహరించినటువంటి ఉపాధ్యాయులు బానోతు రాజు నాయక్ని, భూక్య కవితను, బాలికలను అభినందించారు.

# మత్స్యకారులు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**రఘునాథపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త :**

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని అశ్వరావుపల్లి రిజర్వాయర్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన చేపపిల్లల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని చెరువులో చేప పిల్లలను వదిలి పెట్టారు. అనంతరం మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు నీల ఆగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 123కోట్లతో ప్రభుత్వం చేపపిల్లల పంపిణికి నిధులు కేటాయించారన్నారు. ప్రభుత్వం జిల్లా మత్స్యశాఖకు 2.72లక్షల చేప పిల్లలు కేటాయించగా అందులో రఘునాథపల్లి మండలంలో 86 చెరువులు, కుంటలు ఉండగా 35.40లక్షల చేప పిల్లలు కేటాయించారన్నారు. మండలంలో ఉన్న కుంటల్లో 6.81లక్షల చేపపిల్లలు కేటాయించగా, అశ్వరావుపల్లి రిజర్వాయర్లో 5.40లక్షల చేపపిల్లలను వదిలిపెట్టడం జరుగుతుందన్నారు.



నియోజకవర్గంలోని ఘనపూర్, ధర్మసాగర్ మాదిరిగా సహకార సంఘం సభ్యులే చేపలు పట్టి అమ్మడం ద్వారా ఆర్థికంగా బలపడవచ్చని అయన సూచించారు. రఘునాథపల్లి, వెల్ది, అశ్వరావుపల్లి, గిద్దబండ తండా నుండి తాటికొండ వరకు సుమారు 12 కిలోమీటర్లకు గాను 12కోట్లు బిటీ రోడ్డు మంజూరు అయ్యిందని అయన తెలిపారు. అదేవిదంగా గోవర్ధనగిరి నుండి అన్ని తండాలు కలుపుతూ 13కోట్లతో బిటీ రోడ్డు మంజూరు అయ్యాయని అయన పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాల అభివృద్ధికి పాటుపడే వారినే గెలిపించాలని అయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డీవో గోపిరాం, డిఎఫ్ఓ రాణాప్రతాప్, తహసిల్దార్ ఫణికిషోర్, ఇరిగేషన్ ఏఈ రామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు నీలరాజు, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మహ్మద్ బాషుమియా, పర్శ సిద్దేశ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గాదె మహేందర్‌రెడ్డి, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుల్తాన్ దేవేందర్‌రెడ్డి, మండల నాయకులు మల్కాపూరం లక్ష్మయ్య, ఏదునూరి గట్టేశం, మాలోతు హుస్సేన్, గొరిగె రవి, లోనే శ్రవణ్ కుమార్, కుర్ర రాజు, కడారి రవి, మత్స్య సహకార సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ల తీరుమారకుంటే చర్యలుతప్పవు

**- సీఐ అబ్బయ్య**

**బచ్చన్నపేట, నవంబరు 18 ప్రభాతవార్త :**

రౌడీ షీటర్లు తీరు మార్చుకోకపోతే చట్టపరంగా చర్యలు తప్పవని నర్మెట సీఐ అబ్బయ్య హెచ్చరించారు. మంగళవారం బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఆయన రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వరంగల్ సీపీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు రౌడీషీటర్ల ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చేందుకు ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రౌడీషీటర్ల నేరచరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను గురించి ఎస్‌హెచ్‌ఓను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుండి రౌడీషీట్ ఉన్న వారు ఎలాంటి కేసులో



తలదూర్చరాదని సూచించారు. ఈ కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టంలో ఉన్న యాక్ట్‌ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడపాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా చాలాకాలం నుండి రౌడీషీటు ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తులను గుర్తించి వారి రౌడీషీట్లను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట ఎస్ఐ హమీద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నషాముక్త యువ వికసితభారత్ 2కె రన్

**జనగామ టౌన్, నవంబరు 18 ప్రభాతవార్త :**

విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ జనగామ జిల్లావిభాగ్ ఆధ్వర్యంలో నషాముక్త యువవికసిత భారత్ అభియాన్ 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, యువకులు, పౌరులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. నెహ్రూపార్క్ నుండి బస్టాండ్‌వరకు జాతీయజెండాలను, మత్తు నిర్మూలన అవగాహన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ధూమపానం, మధ్యపానం, డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాల నిర్మూలన చేద్దామంటూ సమాజంలో చైతన్యం తీసుకువచ్చే విధంగా నినాదాలు చేశారు. వందలాది సంఖ్యలో తరలివచ్చిన యువత బస్టాండ్ కూడలివద్ద మత్తుకు వ్యతిరేకంగా తమని, తమ కుటుంబాలని, మిత్రులను, బంధువులను, సమాజాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.



భజరంగ్ దల్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన దేశ అస్తిత్వానికి, అభివృద్ధికి యువతే మూలమని, వారే భవిష్యత్తులో దేశాన్ని సమాజాన్ని నడిపించేవారిని, మన దేశాన్ని అణిచివేయాలని విదేశీ సంస్థలు కుట్రపూరితంగా అనేక రూపాల్లో మత్తు పదార్థాలను విచ్చలవిడిగా విక్రయిస్తూ యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తున్నాయని, తద్వారా వారి జీవితాన్ని, దేశ భవిష్యత్తును నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ కుట్రలను సమర్థవంతంగా ఎదుర్కొని నషాముక్త భారత్‌ని సాధిద్దామని అన్నారు. అందులో భాగంగా నేడు నషాముక్త యువ వికసిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నిర్వాహకులు డా. మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ ప్రతీ కళాశాలలు, విద్యాలయాల్లో నషాముక్త భారత్ కార్యక్రమాలు చేపట్టి యువతలో డ్రగ్స్, మత్తుపదార్థాల అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం మత్తుపదార్థాల నిషేధం, అక్రమ విక్రయాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంబటి బాలరాజు, జిల్లా సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, ఉల్లెంగుల రాజు, ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, బైరునాథ్, శ్రీనివాస్ రెడ్డి, దేశు రాథోడ్, శ్రీనివాస్, ఇట్టబోయిన రాజు, రాంబాబు, మధు, వేణుగోపాల్, అరుణ్‌కుమార్, రాజు, సాయి సుజీత్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## ఏబీసీ సెంటర్‌తోపాటు డంపింగ్‌యార్డ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**జనగామ టౌన్, నవంబరు 18 ప్రభాతవార్త :**



జిల్లాకేంద్రంలోని ఏబీసీ సెంటర్ (జంతు జనన నియంత్రణకేంద్రం)తోపాటు జనగామ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్‌యార్డును జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ దంపింగ్‌యార్డులో చెత్తను విధిగా వేర్వేరుగా క్రమబద్ధంగా కుప్పలుగా పేర్చాలని సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తోపాటు మునిసిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీచేశారు. అలాగే జిల్లా పశువైద్య అధికారులకు జంతు జనన నియంత్రణకేంద్రంలో వెటర్నరీ సర్జన్‌లు తప్పనిసరిగా విధులకు హాజరై ఉండేలా చూడాలని, కుక్కలను తీసుకవచ్చి అవసరమైన నియంత్రణ శస్త్ర చికిత్సలు నిరంతరం నిర్వహించాలని స్పష్టమైన సూచనలు అందించారు. మున్సిపల్ కమిషనర్, జిల్లా పశువైద్యాధికారితోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ

**తరిగొప్పుల, నవంబరు 18 ప్రభాతవార్త :**



మాదక ద్రవ్య మత్తు పదార్థాల వినియోగంతో ఎంతోమంది జీవితాలు నాశనం అవుతున్నాయని వాటి నివారణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపీడీవో లావణ్య, డిప్యూటీ తాసిల్దార్ రామారావు అన్నారు. మండలకేంద్రంలో మాదక ద్రవ్యవినియోగ నివారణ కై విద్యార్థులు, ప్రజలచే మంగళవారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై సాగుతున్న పోరాటంలో ప్రతీఒక్కరూ క్రియాశీల భాగస్వాములు కావాలని, డ్రగ్స్ వాడుతున్న, విక్రయిస్తున్న, అక్రమ రవాణా చేస్తున్న వారి సమాచారం సంబంధిత అధికారులకు తెలియజేయాలని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో పాలు పంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో అభివృద్ధి అధికారి దేవేందర్‌రెడ్డి, ఎంఈఓ జానకి, ఎంపిఓ కృష్ణకుమారి, పోలీసు, అంగన్వాడీ, వైద్యశాఖ అధికారులు, పంచాయితీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టాలి

**బచ్చన్నపేట, నవంబరు 18 ప్రభాతవార్త :**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎంపిడివో మమతాబాయి అన్నారు. మంగళవారం బచ్చన్నపేట, కొడవటూరు, రామచంద్రాపూర్ గ్రామాలకు క్లస్టర్ వారీగా గ్రామాల యొక్క ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లబ్ధిదారులు ఎవరైతే మంజూరైన వారు ఇంతవరకు నిర్మాణం చేపట్టని లబ్ధిదారుల సమావేశమును ఏర్పాటు చేసి త్వరితగతిన నిర్మాణం ప్రారంభించాలని వారిని ప్రోత్సహించారు. లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే, మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. హౌసింగ్ ఏఈ, ఈజీఎస్ ఏపీవో కృష్ణ మల్లికార్జున్, ఎంపీఓ మల్లికార్జున్ హాజరయ్యారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ తక్కువ ఖర్చులో ఇందిర మ్మ ఇల్లు ఏ విధంగా నిర్మించవచ్చో వివరించారు. అలాగే లబ్ధిదారులు అడిగిన ప్రశ్నలకు పూర్తిస్థాయిలో సమాధానాలు అందించారు.

# పత్తి కొనుగోలును వెంటనే ప్రారంభించాలి

నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

పత్తి కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సిసిఐ అవలంబిస్తున్న అవకతవక విధానాల వలన పత్తి కొనుగోలులో ప్రతిష్టంబన ఏర్పడిందని అన్నారు వెంటనే కొనుగోలు ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం నర్సంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు జరిగిన ధర్నాకు ముఖ్యఅతిథిగా ఈసంపెల్లి బాబు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సిసిఐ పత్తి మిల్లులను ఎల్1 ఎల్2 ఎల్3 కేటగిరీలుగా విభజించి పత్తి కొనుగోలులో ప్రతిష్టంభనకు మూలకారణమైందని అన్నారు. దీని మూలంగా ఏర్పడిన ఇబ్బందులను తట్టుకోలేక పత్తి మిల్లుల్లో యజమానులు సమ్మెకు దిగారు నవంబర్ 17 నుండి అన్ని మార్కెట్లలో కొనుగోలు నిలిపివేయడం జరిగింది. దీంతో రైతుల అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది ఇదే కాకుండా పత్తి విక్రయించడం కోసం రైతులకు కపాస్ కిసాన్ ఆప్ తీసుకొచ్చి అందులో నమోదు చేసుకున్న రైతుల పత్తిని కొనుగోలు చేస్తామని



నిబంధన పెట్టడంతో అనేకమంది రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం ఉన్న వాటిని వినియోగించ రాకపోవడం వలన రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది ప్రభుత్వం వెంటనే స్పందించ పత్తి మిల్లుయజమానులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించి అదేవిధంగా రైతాంగం పత్తి అమ్ముకోవడం కోసం తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదే కాకుండా పత్తి తేమశాతం ఎనిమిదిగా నిర్ణయించడం చాలా దారుణమైన పరిస్థితి అన్నారు. దీనిని వెంటనే ఎత్తివేసి తేమశాతాన్ని 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు లేనిచో రైతులు తీవ్రంగా ప్రతిఘటించాల్సి వస్తుందని ఈ ప్రతిఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలే ఎటు సరిపోవట్లేదంటే అనేక నిబంధనలు పెట్టి రైతులకు పత్తి విక్రయించుకోవడానికి ఇక్కట్లు పెట్టడం దారుణమైన విషయం కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి మిల్లు యజమానులతో వెంటనే చర్చలు జరిపి వారి సానుకూలమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి అదేవిధంగా కపాస్ కిసాన్ యాప్ ను వెంటనే ఎత్తివేయాలి తేమశాతాన్ని 22 శాతానికి పెంచాలి అంతేకాకుండా గత సంవత్సరం ఎకరానికి 12 క్వింటాల పత్తికొనుగోలు చేసిన సిసిఐ ఈ సంవత్సరం ఏడు క్వింటాళ్లు మాత్రమే కొంటామని నిబంధన పెట్టడం సరైనది కాదు ఆ నిబంధనను వెంటనే ఎత్తివేసి గత మాదిరిగా ఈసంవత్సరం కూడ 12 కింటాన్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి నాయకులు, కమతం సుధాకర్ సూరయ్య , గడ్డమీది బాలకృష్ణ, హన్మకొండ సంజీవ అలు వాల బాబు లక్కరాజు గట్ల నర్సింహ రాములు, బెంబెలి మలహాల్ రావు, పాల్గొన్నారు.




## శ్రీరామ్‌సాగర్ రెండవ దశ కాలువకు బీమ్‌రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టిలి

**-ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొంత్తకొండ రాజమౌళి**

నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త




శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న హైదరాబాదులోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద జరిగే భారీ బహిరంగ సభకు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎం సిపిఐ( యూ )నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి పిలుపునిచ్చారు. ఎం సిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి పిలుపునిచ్చారు. మంగళవారం ధర్నా బహిరంగ సభ కరపత్రాలను నర్సంపేట మండలం లోని మాదన్నపేట గ్రామంలో నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు .అనంతరం రాజమోళి మాట్లాడుతూ భీమిరెడ్డి నరసింహారెడ్డి పార్లమెంటు సభ్యులుగా కమ్యూనిస్టు నాయకునిగా పోరాడి సాధించిన మహత్తర పోరాట ఫలితం శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువని ఈ కాల్వకు ఆయన పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై కామ్రేడ్ బిఎన్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని, సూర్యాపేటకు బిఎన్ జిల్లాగా పెట్టాలన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవయోధులను సగర్వంగా గౌరవించడం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని అందించాలని ఆయన కోరారు . ఏఐకెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం, జిల్లా కమిటీ సభ్యులు అనుమాల రమేష్, మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, కొత్తకొండ నరసయ్య, రైతు పోలబోయిన కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వంద సంవత్సరాల పండగ ప్రచార జాతను జయప్రదం చేయండి

నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

సిపిఐ వంద సంవత్సరాల పండగ ప్రచార జాతను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. ప్రచార బస్సు జాత 15వ తేదిన కొమరం భీం జిల్లా జోడేఘాట్ నుండి బయలుదేరి సిపిఐ పోరాట చరితను ప్రజలకు తెలుపుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగు వంద సంవత్సరాల ముగింపు సభకు ప్రజలు తరలిరావాలని పిలుపునిస్తూ 20వ తేదిన మధ్యాహ్నం ఒంటి గంటకు నర్సంపేటకు చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో కార్నర్ మీటింగ్‌లో సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, తక్కల్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కలవేని శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో లక్షలాది మంది ప్రజలు 15 వేలమంది



జనసేవా దళ్ ఎర్రదండు కార్యకర్తల కవాతు 40 దేశాల కమ్యూనిస్టు నేతలు భారతదేశ కాకాలు దీరిన కమ్యూనిస్టు యోధులు పాల్గొని భారత దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత పాలకవర్గాల నియంతృత్వ పరిపాలనపై ప్రజల్ని పోరాటాలకు సిద్ధం చేసే విధంగా పోరాట కార్యక్రమాలపై మాట్లాడనున్నట్లు ఈ వంద సంవత్సరాల ముగింపు సభ జయప్రదం కోసం సిపిఐ పార్టీ చేపట్టిన ప్రచార యాత్రలకు ప్రజలు ఘనమైన స్వాగతం పలికి ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయ ప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి అయిత యాకూబ్, జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, దిడ్డి పార్థసారథి, పాలక కవిత, సిపిఐ నాయకులు పిట్టల సతీష్, గడ్డం నాగరాజు, అరుణ శ్రీలత, స్వరూప, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త



నర్సంపేట మండలం గురిజాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర పొదుపు,మార్కెటింగ్ సర్వర సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రలను నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం మండల పరస్పర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్ కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జిరాజు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు దౌడు భాస్కర్, నర్సంపేట ఏఎంసీ డైరెక్టర్ దక్క శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సిరిపురపు నర్సయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్న పెల్లి సాంబశివుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లి రాజ్ కుమార్, కక్కెర్ల సూరయ్య, ముద్ర బోయిన ఏకాంబరం ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, సీనియర్ నాయకులు బండారి చంద్రరావు, కంకల ఒనప్ప గొడిశాల శ్రీనివాస్, గోలి రవి, ముదురు రాజు, మంచిక కుమారస్వామి, మంచికరాజు కంకల ప్రసాద్,మరాఠీ రవి, బండారుపల్లి దేసింగ రావు, జీజీఆర్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి సురేందర్, చిన్న గురిజాల ఉపసర్పంచ్ రాగిడి కమలాకర్ రైతులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు బిఎన్ రెడ్డి పేరు పెట్టాలి

**-ఎం సి పి ఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్**

నర్సంపేట, నవంబర్ 18, ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారథులు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు సూర్యాపేట జిల్లాను బి ఎన్ జిల్లాగా పేరు మార్చాలని డిమాండ్ చేస్తూ ఎంసిపిఐ(యు)నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. మంగళవారం దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో పార్టీ సీనియర్ కామ్రేడ్ పకిడె చంద్రరావు అధ్యక్షతన గ్రామ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు స్థానిక గ్రామ పార్టీ



ముఖ్య నాయకత్వంతో కలిసి రేపటి ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ మాట్లాడుతూ సాయుధ పోరాట యోధులు నిజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణలో బానిస వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించి, 3000 గ్రామాలను ఎర్రజెండా నీడలోకి తెచ్చారని, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని అలాంటి ఆదర్శ జీవితాలను కొనసాగించిన త్యాగ ధనుల చరిత్రను భావితరాలకు అందించేలా ప్రస్తుత పాలక పార్టీలు దృష్టి పెట్టాలని అన్నారు. శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ పూర్తి చేయనిదే నేను మరణం పొందనని, శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ ద్వారా వచ్చే నీటితో నా గొంతు తడుపుకుంటానని అంతవరకు విశ్రమించేది లేదని ప్రతిజ్ఞ గైకొని సాధించారని తద్వారా ఉమ్మడి నల్గొండ,వరంగల్, ఖమ్మం జిల్లాలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి గారు ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అలాంటి మహనీయుని పేరును సూర్యపేట జిల్లాకు బి.యన్.రెడ్డి జిల్లాగా నామకరణం చేయాలని, హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై వారి విగ్రహాన్ని ప్రతిష్టించి వారి చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి భావితరాలకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాపురావు, మాజీ సర్పంచ్ మహమ్మద్ హుస్సేన్,గీసపాక కొమురయ్య, పేర బోయిన చేరాలు, ఐలోని, లాల్ మహమ్మద్, మేరుగు సుధాకర్, సిరి బొమ్మల భాస్కర్, రజబెల్లి, లాసాని బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయి

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, నవంబర్18, ప్రభాతవార్త**

యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లంద క్లబ్ లో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే వేరువేరుగా మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. యువత వివిధ పోటీల్లో పాల్గొని జిల్లా ప్రతిభను ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జాతీయ యువజనోత్సవం సందర్భంగా యువత తమలోని ప్రతిభను ప్రదర్శించి కీర్తి పొందాలన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువతులు చేసిన జానపద నృత్యాలు అలరింపజేశాయి. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, అవగాహనపై ఎంపీ, ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.






# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**టేకుమట్ల నవంబర్ 18 ప్రభాతవార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి, వెంకట్రావుపల్లి( బి) పంగిడిపల్లి, టేకుమట్ల మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు తేమ శాతం లేకుండా చూడాలని, తప్పనిసరి 17 శాతం ఉండాలని, వరి కోత మిషన్ 18 టు 20 ఉండే విధంగా చూసుకోవాలి, తాలు పేరు మీద రైస్ మిల్లర్లు దోపిడి చేస్తున్నారని, రైతులు అప్రమత్తంగా ఉండి వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని, ఇట్టి వరి ధాన్యంలో అక్రమాలు జరగకుండా మండల స్థాయిలో స్థానిక తహసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మండల వ్యవసాయ అధికారి కమిటీ సభ్యులుగా ఉంటారని, వీరి పర్యవేక్షణలో వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించబడతాయని, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఎలాంటి అవక తలకలకు పాల్పడకుండా సుక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం పి రాములు, తహసిల్దార్ కే విజయలక్ష్మి ్మ, ఎంపీడీవో పనస అనిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్ తోటగట్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపల్లి కిరణ్ రావు, నల్లబెల్లి విజేందర్, కనుమరుగుల సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సంగి రవి, వంగ నరేష్, కొయ్యల చిరంజీవి, సట్ల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ

**చిట్యాల, నవంబర్ 18 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ వై ఎస్ నాయకులు మండల కేంద్రంలో నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని తమకు అప్పగించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వినతిపత్రం అందజేశారు. అలాగే వీసీకే పార్టీ రాష్ట్ర యువత అధ్యక్షుడు అంబాల అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసి విద్యార్థుల ఆకలి తీర్చాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఏ వై ఎస్, వి సి కె పార్టీ నాయకులు ఉన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల, నవంబర్ 18 ప్రభాతవార్త :**



అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలును విజయవంతం చేయాలని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం అందుకు తండా, గిద్దె ముత్తారం, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని తెలిపారు. తేమశాతం 18 లోపు ఉన్న ధాన్యాన్ని కంటాల అనంతరం రైతుకు ట్రాక్ సీట్ ఇచ్చి పంపాలని ఆదేశించారు . ట్రాన్స్ పోర్ట్ ఇతర విషయాలు కొనుగోలు కేంద్రాల బాధ్యులు వహించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ, పోలీస్, ఐకెపి, మార్కెటింగ్ శాఖ లు పూర్తిగా బాధ్యత వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని తెలిపారు. ప్రధానంగా వరి కోత మిషన్ 8/2 బి 1 ఆన్ చేసి కోతలు ప్రారంభిస్తే ఏ లాంటి తాలు రాకుండా ఉంటుందని చెప్పారు. ప్రతి క్వింటాకు సివిల్ సప్లై నుండి రూ 35 చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. సివిల్ సప్లై ఇన్ఫోసిమెంట్, ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని చెప్పారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట మార్కెట్ చైర్ పర్సన్, మార్కెట్ వైస్ చైర్మన్ ,మార్కెట్ కార్యదర్శి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, జిల్లా, మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క దాడిలో 16 మందికి గాయాలు..!

## -క్షతగాత్రులు చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరిక

**మహదేవపూర్, నవంబర్ 18, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలో మంగళవారం పిచ్చికుక్క స్వైర విహారం దాడి చేసిన సంఘటనలో 16మంది గాయాల పాలయ్యారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంఘటన చోటుచేసుకుంది. గాయాల పాలైన వారిని వెనువెంటనే చికిత్స నిమిత్తం తరలి వెళ్లారు. పిచ్చికుక్క దారివెంట రాకపోకలు సాగిస్తున్న వ్యక్తులను అరుస్తూ, గాయపరిచిందని కాగా ఈసంఘటనలో చిన్నపిల్లలు, వృద్ధులు సైతం గాయాలపాలయ్యారు. కాగా గ్రామాల్లో కుక్కల స్వైర విహారం పెరిగిందని, దీంతో ఇప్పటికే అనేక మంది కుక్కల దాడులకు గాయాలపాలయ్యారని తెలుపుతున్నారు. దాడుల్లో గాయపడి చికిత్స పొందుతున్న 16మందిని మహదేవపూర్ సామాజిక వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఎన్.విద్యావతి తెలిపారు. దాడిలో గాయపడ్డ వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వెల్లడించారు. కాగా పిచ్చికుక్కల దాడుల నియంత్రణకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ఇలాంటి దాడులు పునరావృతం అవుతున్నాయని తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కండ్లు తెరిచి ఇలాంటి ఘటనలు మరోమారు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# మాజీ సర్పంచ్ సదానందం ఔదార్యం

## కేజీబీవీ విద్యార్థిని చేరదీత

## దుస్తులు, నోట్ బుక్స్ అందజేత

## విడిపోయిన తల్లిదండ్రులు

**చిట్యాల, నవంబర్ 18 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న దాసరపు శ్రీజ ( 14) కుటుంబ కలహాలతో తల్లిదండ్రులు దూరమై వారి ప్రేమకు దూరమైంది. ఈ విషయం ఉపాధ్యాయుల ద్వారా మాజీ సర్పంచ్ కొక్కుల సదానందం వరకు చేరింది. విషయం తెలుసుకున్న సదానందం విద్యార్థిని శ్రీజను అక్కున చేర్చుకున్నారు. విద్యార్థినికి దుస్తులు, నోట్ బుక్స్ తదితర వస్తువులను అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. విద్యార్థిని శ్రీజ చదువు పూర్తి అయ్యేవరకు తన బాధ్యతగా తీసుకుంటానని హామీ ఇచ్చి అతని దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే భూపాలపల్లి జిల్లా గుడాడ్ పల్లి గ్రామానికి దాసరపు రాధిక రత్నాకర్ కుమార్తె శ్రీజ ను మండల కేంద్రంలోని కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు. అనంతరం ఏర్పడిన కుటుంబ కలహాలతో తల్లిదండ్రులు విడిపోయినట్లు తెలిసింది. వారి కుమార్తె శ్రీజ తల్లిదండ్రుల ఆప్యాయత అనురాగాలు నోచుకోక పసితనంలో ఒంటరిగా పాఠశాలలో విద్యార్థినిలతో గడుపుతుంది. శ్రీజ అత్యవసరాలకు ఆటు సహచర విద్యార్థినీలు, ఉపాధ్యాయనీలు ఆమెకు చేదోడు వాదోడుగా నిలిచారు. ఈ నేపథ్యంలో శ్రీజ తల్లిదండ్రుల కు సంబంధించిన సమాచారం తెలియకుండా గడుపుతోంది. తల్లిదండ్రులు ఉన్న అనాథగా ఆశ్రమ పాఠశాలలో తన సహచరులతో కలిసి ఉంటూనే తల్లిదండ్రుల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటుంది. ఇలాంటి పరిస్థితి ఏ మిత్రురాలికి రాకూడదని వేడుకుంటుంది. శ్రీజ దీనగాథను విన్న మాజీ సర్పంచ్ కొక్కుల సదానందం విద్యార్థినికి దుస్తులు, నోట్ బుక్స్, ఇతర సామాగ్రిని అందించి, తన ఔదార్యాన్ని చాటుకున్నారు. విద్యార్థిని పరిస్థితిని ఆకలింపు చేసుకొని జిల్లా ,మండల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ఇతర దయార్ద్ర హృదయం కలిగిన వ్యక్తులు స్పందించి శ్రీజకు అండగా నిలవాలని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయినీలు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే విడిపోయిన శ్రీజ తల్లిదండ్రులను ఏకం చేసే యత్నం చేయాలని కోరుచున్నారు.

# మత్తుపదార్థాలతో భవిష్యత్తు అంధకారం

మహబూబాబాద్ టౌన్,నవంబర్18,ప్రభాతవార్త:

మత్తుపదార్థాలతో తమ బంగారు భవిష్యత్తు అంధకారంలో పడుతుందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అన్నారు. నషా ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండడంతో పాటు తమ తల్లిదండ్రులను మత్తు పానియాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. ఆల్కహాల్, సారాయి, గంజాయి తదితర వాటిని



సేవించడం వలన అనేకమంది విద్యార్థులు తమ నిండు జీవితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా చేసే వారి సమాచారాన్ని పోలీస్‌లకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.కుమార్, శ్రీను, స్వాతి, శ్రీనివాస్, పర్వీన్‌బేగం, సాదిక్‌అలీ, రవికిరణ్, నవీన్‌భార్గవి, సురేందర్, కిరణ్‌కుమార్, సరిత, స్వరూప, సృజన, శ్రావణ్, రవి, పూర్ణిమ, భాగ్యలక్ష్మి, లక్ష్మి, కళావతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో అత్యున్నత వైద్యసేవలు

**-డాక్టర్ సుధీర్‌రెడ్డి**

బయ్యారం,నవంబర్18,ప్రభాతవార్త:



పిల్లలు, మహిళలకు జిల్లాలోనే అత్యున్నత వైద్యసేవలు వెన్నెల చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో అందిస్తున్నామని హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బయ్యారం ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని సందర్శించి జర్నలిస్ట్ ప్రతినిధులను కలసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హాస్పిటల్ ప్రారంభించి వందరోజులు పూర్తి అయిందన్నారు. ఆసుపత్రిలో పిడియాట్రిక్ మల్టీ స్పెషాలిటి, పెరినాటల్ కేర్ వెన్నెల చిల్డ్రన్స్ అత్యుత్తమ వైద్య సేవలను విస్తరించడంలో జిల్లాలో నమ్మకమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ నూతన సౌకర్యాలను అదునాతన పిడియాట్రిక్, నియోనాటల్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 24/7గంటలు అత్యవసర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మా ఆసుపత్రిలో డైరెక్టర్ జోష్నారెడ్డి హాస్పిటల్‌లో ఎల్లప్పుడూ మహిళలు, పిల్లల సంరక్షణలో అత్యున్నత ప్రమాణాల సేవలకు కట్టుబడి ఉందని, వైద్య ప్రమాణాలు మరింత బలోపేతం చేయడానికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. కార్పోరేట్ వైద్యంలా జిల్లాలో వెన్నెల ఆసుపత్రి సామాన్య ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలు అందించడానికి వీలు కల్పిస్తుందన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన ఎంపిడివో

బయ్యారం,నవంబర్18,ప్రభాతవార్త:

మండలంలో వసతిగృహాల్లో మెనూ అమలుపై జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం ఏకలవ్య మోడల్ స్కూల్‌ను ఎంపిడివో దీపిక తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదులు పరిశీలించి విద్యార్థినిల సమస్యల గురించి ఆరా తీశారు. హాస్టల్లో ఉన్న వంటగదిని, స్టోర్‌గదిని పరిశీలించి నిర్వహకులకు తగు సూచనలు చేశారు. నూతన మెనూ ప్రకారమే రుచికరమైన భోజనం అందించాలన్నారు. వసతిగృహం పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశోక్, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో వ్యాసరచన,చిత్రలేఖన పోటీలు

మహబూబాబాద్ టౌన్,నవంబర్18,ప్రభాతవార్త:



జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా గ్రంథాలయంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా హాజరైన రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టర్ పింగళి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకను వెలికితీయడానికి వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు దోహదపడుతాయన్నారు. మనిషి ఓడితే ఇతరులు గెలిచేసినా పుస్తకాలు మాత్రం ఓదారుస్తాయని, ప్రతి ఒక్కరు పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత, గ్రంథపాలకులు విజేందర్, సి.హెచ్ రవి, రుద్రారపు వీరేందర్, భూలక్ష్మి, యాదమ్మ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నారాయణ, శ్రీధర్, సత్తార్, రషీద్, వినోద్, అజయ్, ప్రవీణ్, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో సహకారం అందించాలి

గార్ల,నవంబర్18,ప్రభాతవార్త:



మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా విడిగా సహకరించి యువత బంగారు భవితకు బాటలు వేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పోలీస్, మండలాభివృద్ధి, రెవెన్యూ అధికారులు కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నషా ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన కలిగే చెడు పరిణామాలు యువతపై ప్రభావం చూపుతాయని వాటి నుండి యువతను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శారధ, ఎంపిడివో మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రమేష్, వెంకట్‌లాల్, కృష్ణగౌడ్, హతిరాంనాయక్, బాబులాల్, వెంకన్న, యాకుబ్‌పాషా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ

**-సీఐ రవికుమార్**

బయ్యారం,నవంబర్18,ప్రభాతవార్త:



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గార్ల,బయ్యారం సీఐ రవికుమార్ అన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బయ్యారం మండలకేంద్రంలోని గాంధీసెంటర్ సర్కిల్ రహదారిపై నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు, యువత బంగారు భవిష్యత్తును మాదకద్రవ్యాలు నాశనం చేస్తున్నాయన్నారు. 25ఏళ్ల లోపు యువత ఎక్కువగా మత్తుకు బానిసవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం మండల ప్రజలకు, యువతి,యువకులకు మండల ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ఏస్సైలు తిరుపతి, మైబూబిలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో దీపిక, యంఈవో దేవేంద్రచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రెవెన్యూ, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఇంటర్‌లింకింగ్ ప్రారంభం

గార్ల,నవంబర్18,ప్రభాతవార్త:



గార్ల, డోర్నకల్, కొత్తపేట సెక్షన్‌ల మధ్య ఇంటర్‌లింకింగ్ లైన్‌ను ప్రారంభించినట్లు విద్యుత్‌శాఖ ఎస్.ఈ విజయేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 19.81లక్షల వ్యయంతో 20కిలో మీటర్ల మేర కొత్తపేట, బయ్యారం మండలాల దిశగా ప్రతిపాదించి అమలు చేశామన్నారు. దీంతో 33కేవీ గుండ్రాతిమడుగు ఫీడర్‌పై ఉన్న ఓవర్‌లోడ్ సమస్య తగ్గుతుందని తద్వారా వినియోగదారులకు నిరవధిక విద్యుత్ సరఫరా అందే అవకాశం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ హీరాలాల్, ఏడిఈ రమేష్, ఏఈలు సుమన్, మహేంద్రబాబు, సబ్‌ఇంజనీర్ మధు, ఫోర్‌మన్ సాంభమూర్తి, ఏఎల్‌ఎమ్స్ పాల్గొన్నారు.

## ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలి

గార్ల,నవంబర్18,ప్రభాతవార్త:

హైద్రాబాద్‌లో జనవరి 25-28తేదీన జరుగనున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో తాళ్లపల్లి రమా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో ఏడ్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై పెరుగుతున్న వేదింపులు, హత్యాచారాలు, హింసలు ఆగాలంటే మహిళల రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు. అనంతరం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. సత్యవతి, నాగమణి, ఉమాపతి, సుజాత, లక్ష్మి, నాగమణి, కవితా, పద్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలు పట్టించుకోని ఆర్డీవోపై ప్రధాన న్యాయమూర్తి సీరియస్

## కార్యాలయాన్ని జప్తు చేయించిన కోర్టు

తొర్రూరు, నవంబర్ 18, ప్రభాతవార్త



డివిజన్ లోని దంతాలపల్లి మండలానికి చెందిన రైతులు తన భూముల్లోనుండి ఎస్సారెస్పీ కాలువ తవ్వినందుకాను, తమకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం న్యాయసమతంగా లేదని ముగ్గురు రైతులు 2000 సంవత్సరంలో కోర్టును ఆశ్రయించడంతో కోర్టు జడ్జ్ చారిత్రాత్మకంగా తొర్రూర్ ఆర్డీవో కార్యాలయం ను జప్తు చేయాల్సిందిగా తీర్పునిచ్చిన సంఘటన మహబూబా జిల్లా కోర్టులో నెలకొంది. వివరాలకు వెళ్తే దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన ముగ్గురు రైతులు!!సాదు ధర్మారెడ్డి, కోరిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కోరిపెల్లి వెంక!!న్నతమ వ్యవసాయ భూముల గుండా ళీళిళీళి కెనాల్ కాల్వ పోయినందుకు తగిన నష్టపరిహారం అందలేదని 2000 సంవత్సరం నుంచే న్యాయపరమైన పోరాటం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చెల్లించిన పరిహారం సరిపోకపోవడంతో, రైతులు జిల్లా కోర్టును ఆశ్రయించారు. 2024లో ఈ కేసును విచారించిన మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ, ముగ్గురు రైతులకు తగిన నష్టపరిహారం అందించాలంటూ తొర్రూరు ఆర్డీవోకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఆదేశాలను సవాల్ చేస్తూ ఆర్డీవో హైకోర్టును ఆశ్రయించినప్పటికీ, జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా వాయిదా వేస్తూ వచ్చాడు. జిల్లా కోర్టు ఆదేశాలను పట్టించుకోలేదన్న అభిప్రాయంతో, ప్రధాన న్యాయమూర్తి సీరియస్ ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిరక్ష ్యంి చూపినందుకు, తొర్రూరు ళిదీవీ కార్యాలయాన్ని జప్తు చేయాలని తీర్పు ఇచ్చారు. తీర్పు నేపథ్యంలో కోర్టు అధికారుల పర్యవేక్షణలో ప్రైవేట్ వాహనంలో ఆర్డీవో కార్యాలయానికి చెందిన బీరువాలు, కంప్యూటర్లు, కుర్చీలు, పత్రాలు సహా పలు సామాగ్రిని తరలించారు.

# తొర్రూరు వార్త

## మాదక ద్రవ్య నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఎస్సై మాలోత్ సురేష్

నరసింహుల పేట నవంబర్18 ప్రభాతవార్త



మాదకద్రవ్య నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై మాలోత్ సురేష్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో మాదక ద్రవ్యాలు మత్తుపదార్థాలు దుర్వినియోగం నివారణ వినియోగం తగ్గించే కార్యక్రమం నిర్వహించి అనంతరం ప్రతి ఒక్కరు వీటి పట్ల అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలకు అలవాటు పడితే విలువైన జీవితం ఆగమైపోతుందని దీని నివారణ కోసం ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

## తాసిల్దార్ రమేష్

నరసింహుల పేట నవంబర్ 18



విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని తాసిల్దార్ రమేష్ బాబు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ బీసీ హాస్టలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి ఆహారాన్ని పలు రికార్డులను పరిశీలించి విద్యార్థి యొక్క మెనూ వివరాలు వారి యొక్క విద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని వారికి కావలసిన నాణ్యతమైన విద్య భోజనం అన్ని వస్తువులు కల్పించడం జరుగుతుందని కావున విద్యార్థులు మంచి చదువు చదివి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు తాసిల్దార్ వెంట ఆర్ఐ అఖిల్ వార్డెన్ గంట భాస్కర్ సిబ్బంది మల్లయ్య శీను పాషా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ప్రాంతాలు పరిశీలన

నరసింహుల పేట నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని ఆఖీరు వాగు నుండి ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ప్రాంతాలను మంగళవారం రెవెన్యూ మైనింగ్ అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక లభ్యత ప్రమాణాలను పరిశీలించడం జరిగిందని ఈ ప్రాంత ఇసుక లబ్భిత వివరాలను జిల్లా అధికారులక నివేదిక అందజేయడం జరుగుతుందని వారు అన్నారు అసిస్టెంట్ జియాలజిస్ట్ శ్రీనివాస్ అసిస్టెంట్ గ్రౌండ్ వాటర్ అధికారి వంశీ తాసిల్దార్ రమేష్ బాబు ఏఈ తదితరులు పాల్గొన్నారు.



# పొగమంచు కారణంగా ప్రయాణాలు చేయవద్దు

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో రాత్రి, తెల్లవారుజామున అవసరం తప్ప ప్రయాణాలు చేయవద్దని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రజలకు సూచించారు. ఇటీవల పొగమంచు కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల దృష్ట్యా, ఎస్పీ ప్రజలను హెచ్చరిస్తూ..దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులను గమనించే సామర్థ్యం గణనీయంగా తగ్గిపోతుందని, అల్ప నిరక్ష ్యంి కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. అత్యవసర పరిస్థితులు తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలు నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉన్న సమయంలో వాహనాలు నడిపేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ వివరించారు. వాహనాలను వేగంగా నడపకూడదని శ్రద్ధగా, నిదానంగా ప్రయాణించాలని తక్కువ దూరం మాత్రమే కనిపించే పరిస్థితుల్లో హెడ్‌లైట్లను లోబీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. అత్యవసరంగా ప్రయాణం తప్పనిసరి అయినపుడు బ్రేకులు, లైట్లు, టైర్లు వంటి వాహన భాగాలను తప్పకుండా ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మాత్ ఓవర్‌టేక్‌లు, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు వంటి ప్రమాదకర చర్యలు పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ద్వారా వాహనదారులు తమ గమ్యస్థానాలకు సురక్షి తంగా చేరుకోవడమే లక్ష ్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

# అంబేద్కర్ విగ్రహన్ని ఢీ కొట్టిన లారీ..!

## -ప్రమాదంలో ఇద్దరికీ గాయలు..

## -క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు

మహదేవపూర్, నవంబర్ 18, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహన్ని ఓ ఇసుక లారీ మంగళవారం ఢీ కొట్టింది. ఈసందఘటనలో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యినట్లు సమాచారం. దీంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా డ్రైవర్ అజాగ్రత్తతోనే అంబేద్కర్ విగ్రహన్ని ఢీకొన్నట్లు తెలుస్తోంది. ఇసుక లారీల వేగ నియంత్రణ లేక అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. వేగ నియంత్రణలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టి, ప్రమాదాల భారిన పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# నూతన లేబర్ పాలసీని ఉపసంహరించుకోవాలి : సీఐటీయూ

నెల్లికుదురు, నవంబర్ 18, ప్రభాతవార్త



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం శ్రమశక్తి నీతి, 2025 పేరుతో తెచ్చిన నూతన లేబర్ పాలసీ కార్మికులను బానిసలుగా మార్చేందుకు కుట్ర అని దానిని వెంటనే ఉవసంహరించుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. మంగళవారం నెల్లికుదురు మండల సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం బొల్లం ఎల్లయ్య, బొల్లేపల్లి వీరలక్షి ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని ప్రసంగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మరిన్ని లాభాలు పెంచేందుకు శ్రమ శక్తి నీతి, 2025 పేరుతో తెచ్చిన నూతన కార్మిక విధానం రాజ్యాంగంలోని సామాజిక న్యాయం, సమానత్వం, శ్రమకు తగిన గౌరవం లాంటి అంశాలకు విరుద్ధంగా ఉందని విమర్శించారు. . ఈ పాలసీని ప్రభుత్వం విరమించుకోకపోతే రాబోయే కాలంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం 15 మందితో నెల్లికుదురు మండల నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా పెరుమాండ్ల బాబు గౌడ్ ఎన్నికైనారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇసంపల్లి సైదులు, పద్మ, మాధవి, రామకోటి, బత్తిని వెంకన్న, కారం రవి, నరేష్, తదితరులు పాల్గొన్నారు

# వరి కోత యంత్రాల కొరతతో రైతుల ఇక్కట్లు

నెల్లికుదురు(ఇనుగుర్తి). నవంబర్ 18, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పంట కోత దశకు వచ్చి 20రోజులు కావస్తుంది కానీ సరిపడానంత వరి కోత యంత్రాలు అందుబాటులో లేకపోవడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారు అక్టోబర్ నెలలో సంభావించిన మొంత తుఫాన్ కారణంగా కోతకు వచ్చిన వరి చేల్లు అన్ని నీట మునిగి పోవడం తో రైతులు త్రీవంగా నష్టపోయారు వర్షాలు తగ్గుముఖం పట్టినంక నీట మునిగిన వరి పంటను కోయడానికి రైతులకు వరి కోత యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో వరి ఎన్నులన్నీ రాలిపోతున్నాయి కొన్ని గ్రామాల్లో వరిదాన్యానికి మొలకలు వస్తున్నాయని మగ్రికుంత రైతులు భూక్యా ప్రభాకర్ శ్రీనివాస్ రాజు బొంద్యాలు ఆవేదన తో ప్రభాత వార్త కు తెలిపారు వ్యవసాయ అధికారులు రైతులబాధలను అర్థం చేసుకుని ఇతర ప్రాంతలా నుండి వరి కోత యంత్రాలను తెప్పించి రైతులను ఆదుకోవాలని మండల రైతులు కోరుచున్నారు

## ఇచ్చిన హామీలు ఒక్కటైనా నెరవేర్చారా..

. కాంగ్రెస్ పాలనలో కాంటా,కరెంటు కష్టాలా..

...మాజీ మంత్రి హరీష్ రావు...

*కేసముద్రం 18 నవంబర్ ప్రభాతవార్త..*

...వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని బిఆర్ఎస్ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.... పత్తి రైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంటా వరకు అన్ని సమస్యలేనని విమర్శించారు. సమయానికి ఎరువులు అందక,కరెంటు సరిగ్గా రాక, రైతుబంధు రుణమాఫీ చేయక,బోనస్ ఊసే ఎత్తక రైతులను దగా చేశారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మేలుకోకపోతే తెల్ల బంగారాన్ని తీసుకొచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు 60 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎంకు పత్తి రైతుల పరిస్థితిపై కేంద్రానికి విన్నవించే అవకాశం రాలేదా అని ప్రశ్నించారు. ఉప ఎన్నికలలో గెలిచేందుకు విచ్చలవిడిగా డబ్బులు పంచిన రేవంత్ రెడ్డి రైతులకు మద్దతు ధర కల్పించలేకపోతున్నారా అని దుయ్యబట్టారు. ఎల్ వన్,ఎల్ టు,ఎల్ త్రీ విధానం కపాస్ యాప్ లో 8



12 శాతం ఉండాలన్న నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలపై పత్తి రైతులకు అరచేతిలో వైకుంఠం చేతల్లో నరకం చూపిస్తున్నారని విమర్శించారు. గత సంవత్సరం మాదిరిగానే 12 క్వింటాల పత్తిని కొని రైతులను ఆదుకోవాలని అన్నారు. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర,తక్కెళ్లపల్లి రవీందర్ రావు,సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్,మాలోత్ కవిత, శంకర్ నాయక్, రాకేష్ రెడ్డి, నీలం దుర్గేష్,శ్రీనాథ్ రెడ్డి,ఊకంటి యాకూబ్ రెడ్డి, రావుల రవిచంద్ర రెడ్డి, నజీర్ అహ్మద్, కముటం శ్రీను, రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు....

## విద్యార్థులకు నీట్, జేఈఈ, ఎంసెట్ శిక్షణ ఇవ్వాలి

జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి.

*ప్రభాత వార్తా సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో స్టెమ్60 మాదిరిగా ప్రభుత్వ కళాశాలలు, గురుకుల విద్యా సంస్థల్లో నీట్, ఎంసెట్ శిక్షణకు కోచింగ్ ఇచ్చే అంశం పై అధికారులతో కలెక్టర్ సమావేశంహనుమకొండ: ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను నీట్, జేఈఈ, ఎంసెట్, తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచే విధంగా కోచింగ్ ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్, సాంఘిక సంక్షేమ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ విద్యాలయాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయే విద్యాసంస్థల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో నీట్, జేఈఈ, ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్, విద్యార్థుల ఎంపికకు ఎలాంటి



కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్లో టెస్టు లను నిర్వహిస్తున్నారా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, కేజీబీవీ, టిఎస్ఆర్జెసి, మైనారిటీ, మోడల్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు కోచింగ్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్వో వై.వి. గణేష్, డీటీడబ్ల్యూవో ప్రేమ కళ, బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, వివిధ గురుకులాల ఆర్సిఓలు, అధికారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంట్ ను స్తంభింప చేయండి

*ప్రభాతవార్త సుబేదారి:*

బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్పించి, చట్టబద్ధత కల్పించేలా డిసెంబర్ 1నుండి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇండియా కూటమిలోని 243 మంది పార్లమెంట్ సభ్యులతో స్తంబింపజేసేలా కృషి చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపులో భాగంగా మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్యతో ములాఖత్ సందర్భంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి, చేతులు దులుపుకోవడం కాదని, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కలిగించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీ, రాష్ట్రపతిలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదింపజేసిన బీసీ బిల్లుకు రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్పించి, రిజర్వేషన్లకు చట్టబద్ధత కలిగించేలా ఒత్తిడి తేవాలని, లేకుంటే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఒప్పించి, ఇండియా కూటమిలోని 243 మంది పార్లమెంట్ సభ్యులచే పార్లమెంట్ ను స్తంభింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రములో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు బిల్లు అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదింప జేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేసి బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్పించి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాలని, లేనియెడల రాష్ట్రంలో బీసీలంతా కలిసి అగ్గి రాజస్తామని హెచ్చరించారు. బీసీ జేఏసీ నేతలతో మూలాఖత్ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారితో చర్చించి బీసీ రిజర్వేషన్ల సాధనకై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామని, పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై తన గళాన్ని వినిపిస్తానని ఈ సందర్భంగా కడియం కావ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈవి శ్రీనివాసరావు, బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, తమ్మేలా శోభారాణి, డాక్టర్ చిర్ర రాజు, అరేగంటి నాగరాజు, వేముల మహేందర్, ద్యాగల శ్రీనివాస్, తడక సుమన్, కాసగాని అశోక్, పంజాల మధు, కోలా ప్రతాప్, పెరుమాండ్ల అనిల్, శంకర్, తుపాకుల రవి, కడారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువకున్ని బలిగొన్న లోన్ అప్స్.

...చిటికెలో వచ్చే డబ్బు తో జీవితాలు బుగ్గి పాలు

*. .హన్మకొండ బ్యూరో.నవంబర్ 18.(ప్రభాత వార్త)*

ఒక్క క్లిక్ తో వచ్చే డబ్బు మనిషి జీవితాన్ని బుగ్గి పాలుచేస్తుంది.అవసరం అని సులువు పద్ధతిలో అప్పులు చేస్తే జీవితాలు తారు మారు అవుతున్నాయి.మన అవసరాల బట్టి ఎదుటి వారు గ్రహించి డబ్బులు అప్పుగా ఎరా వేసి తీర్చమని మన కాటికి పోయే దాకా ఏంటపడుతుంటారు.మన అవసరన్ని ఆసరా చేసుకొని మనం చిత్తూ అయ్యే వరకు మనల్ని పీడించి పిప్పు చేస్తారు.మన ఒత్తిడి చూసి అప్పు తీసుకోమని టార్చర్ చేస్తారు..దానికి మిత్తి కి మిత్తి వేసి తీర్చమని టార్చర్ చేస్తారు. హన్మకొండ నగరం లో మంగళ వారం యువకున్ని బలిగొన్న సంఘటన ఒక ఉదాహరణ.గోలి నవీన్ రెడ్డి (30) హన్మకొండ జిల్లా గోపాలపురం టీ వి కాలనీ కి చెందిన వాడు.ఇటీవల అయన తండ్రి గుండె పోటు తో మరణించాడు. గ్ర టవర్ కాలనీ లో స్వంత ఇంటిలో చిన్న కిరణం, వాటర్ ప్లాంట్ నడిపిస్తూజీవనాన్ని సాగిస్తున్నాడు.ఇటీవల అతని చెల్లె వివాహం జరిగింది.అతనికి తీర్చలేని అప్పులు ఏమి లేవని కేవలం లోన్ అప్స్ ద్వారా తీసుకున్న డబ్బులు చెల్లించాలి. ఒత్తిడి పెరగడం తో బావిలో దునికి ఆత్మ హత్య చేసుకోవడం అందరిని ఆచార్యనికి గురి చేసింది.

## గుర్తు తెలియని మగ వ్యక్తి మృత దేహంలభ్యం.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.ములుగు జిల్లా కేంద్రంలో లెజెండ్ వైబ్రిడ్జ్ వెనుకల గల నీటి మడుగులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం ఉన్నట్లు మున్సిపాలిటీ సిబ్బంది అయినటువంటి పిన్నిటి రజినీకర్ రెడ్డి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసు వర్గాలు తెలిపాయి.ఆ గుర్తు తెలియని మగ వ్యక్తి యొక్క వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందని,బారి తెల్ల గడ్డంతో తెల్ల చొక్కా ధరించి ఉన్నాడని,ఈ మగ వ్యక్తి మృతదేహాన్ని మున్సిపాలిటీ సిబ్బంది సహాయంతో ములుగు గవర్నమెంట్ ఆసుపత్రిలోనీ మార్చురీ గది నందు భద్రపరచడం జరిగిందని ములుగు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.ఈ పై లక్షణాలతో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి ఎవరికైనా తెలిసినట్లు అయితే ములుగు ఎస్సై చరవాణి నెంబర్ 8712670081 కి కాని లేదా ములుగు పోలీస్ స్టేషన్ చరవాణి నెంబర్8712670082 కి కానీ సమాచారం అందించాలని తెలిపారు.




## మూడునెల్ల గుంజేడు ముసలమ్మా ఉండి ఆదాయం 3 లక్షల పై నే

*కొత్తగూడ నవంబర్ 18 ప్రభాతవార్త*



: గుంజేడు ముసలమ్మ మూడు నెలల ఉండి లెక్కింపు మంగళవారం చేశారు. రూ. 3,4 6,751 వచ్చినట్లు దేవదాయక స్పెషల్ ఆఫీసర్ అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో శేష గిరిరావు పూజారులు పాలగ్గొన్నారు.

## ముదిరాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో పరామర్శించిన జిల్లా నాయకులు

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 18*

రాయపర్తి మండలంలో ముదిరాజ్ కుటుంబానికి చెందిన బండారి రమ చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందగా, ముదిరాజ్ కుల బంధువులైన ముదిరాజ్ సేవాసమితి నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్, కుటుంబ స్థితిగతులను పరిశీలించి మన ముదిరాజ్ జాతి తరపున సహృదయంతో స్పందించి పిల్లల భవిష్యత్తుకై ఆర్థికంగా ముదిరాజ్ సేవాసమితి నిలబడుతుందని హామీ ఇచ్చారు. త్వరలోనే వారికి ఆర్థిక సహకారం అందుతుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చెవు యాకయ్య ముదిరాజ్, సంఘం సభ్యులు బండారి అశోక్ ముదిరాజ్, చెవ్వు రాజు ముదిరాజ్, సోడం శ్రీనివాస్, ముదిరాజ్ గూబ ఉప్పలయ్య ముదిరాజ్, కుక్కల నరేష్ ముదిరాజ్ ముదిరాజ్ బంధువర్గం పాల్గొన్నారు

## నిలువు దోపిడీ చేస్తున్న అనిత జిరాక్స్ నిర్వాహకులు

*హసన్ పర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త.*

హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయం ముందు ఉన్న అనిత జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు ప్రజలను నిలుపు దోపిడి చేస్తున్నారని తహసిల్ కార్యాలయానికి వివిధ పనులపై వస్తున్న ప్రజలు వాపోతున్నారు. మండల అభివృద్ధి కార్యాలయము, పోలీస్ స్టేషన్, మండల విద్యాశాఖ కార్యాలయము, వ్యవసాయ కార్యాలయము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, ముఖ్యంగా తహసిల్ కార్యాలయానికి వివిధ పనులపై వస్తున్న ప్రజలు అవసర నిమిత్తం జిరాక్స్ లకు, వివిధ అప్లికేషన్ ఫారంలకు, చెక్ లిస్టులకు అనిత జిరాక్స్ సెంటర్ కు వెళ్లినప్పుడు ఇష్ట రాజ్యాంగ, అడ్డు అదుపు లేకుండా, లెక్క పత్రం లేకుండా డబ్బులు గుంజుతున్నారని బాధిత ప్రజలు లబోదిబోమంటున్నారు. ఒక్క జిరాక్స్ కాపీ కి 3 రూపాయలు, చెక్ లిస్ట్ పేపర్ కు 10 రూపాయలు, ఫ్యామిలీ మెంబర్ ఫారంకు 50 రూపాయలు, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలకు ఇష్టం వచ్చినట్లు డబ్బులు వసూలు చేస్తున్నట్లు బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తహసిల్ కార్యాలయ సమీపంలో మరో జిరాక్స్ సెంటర్ లేకపోవడంతో అనిత జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు డబ్బులు గుంజుతున్నారని అనేకమంది తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరి కొంతమంది బాధితులు అయితే అనిత జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు చేస్తున్న ఈ వసూళ్ల దందా వెనకాల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది కి సంబంధం ఉన్నట్లు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తహసిల్దార్ ఈ వ్యవహారంపై చర్యలు చేపట్టి అనిత జిరాక్స్ సెంటర్ నిర్వాహకులను అదుపు చేయాలని, లేని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు బాధితులు పేర్కొన్నారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

*నవంబర్ 18 కాజిపేట్ మండల్ (ప్రభాతవార్త)*

గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాజిపేట్ రైల్వే పీఎస్పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. సుమారు ఉదయం ఏడు గంటల సమయం ముందు కాజీపేట టౌన్ రైల్వే స్టేషన్ సమీపంలో గల రైలు పట్టా లపై గుర్తుతెలియని మగ మనిషి సుమారు వయసు 55 నుండి 60 సంవత్సరాలు గల గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడు.అతని వివరాలు తెలిసినచో జి ఆర్ పి కాజిపేట్ హెడ్కానిస్టేబుల్,వి.వెంకటయ్యసెల్ నెంబర్,984919 8382,9948 348070 సమాచారం తెలుపగలరు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలి

**-ప్రజలు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నా ఖర్చు పెట్టె పరిస్థితి లేదని ఆగ్రహం..**

**-సమగ్ర సమాచారం ఇవ్వడం లేదని డిఈఓపై అసంతృప్తి వ్యక్తం**

**-పేపరు పెడితే సరిపోదని..నిరంతరం పర్యవేక్షణ చేయాలి...**

**-సింగరేణి అధికారులు సమావేశానికి రాలేదని అసంతృప్తి వ్యక్తం**

**-వరంగల్ ఎంపి, దిశా కమిటీ ఛైర్మన్ డాక్టర్ కడియం కావ్య**

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని వరంగల్ పార్లమెంటు సభ్యులు అండ్ దిశా కమిటీ ఛైర్మన్ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ సమావేశం డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ, దిశా కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ..జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని, సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా విద్యా హబ్‌గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైద్య సేవలపై సమీక్షి ఒచిన ఛైర్మన్ 45 శాతం ఆపరేషన్లు, 55శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. కు.ని. ఆపరేషన్లు అవగహన కల్పించాలని సూచించారు. ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్సీడీ, డయాబెటిస్, హైపర్ టెన్షన్, కాన్సర్ స్క్రీనింగ్ పకడ్బందీగా జరగాలని స్పష్టం చేశారు. గుర్తించిన వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మలేరియా సోకకుండా ముందస్తు పరీక్షలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉన్నందుకు వైద్య సేవలను అభినందించారు. డయాలసిస్ సేవలు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని, జాప్యం వల్ల నిధులు వాపసు వెళ్లే అవకాశం ఉందని, 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్థల సమస్య ఉందని తెలుపగా ఎందుకు జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం బాగా అభివృద్ధి కావాలని పథకాలు ఇస్తున్నామని పర్యవేక్షణ లోపం వల్ల జాప్యం జరుగుతోందని అన్నారు. చిన్నారులు అరిజం ఆరోగ్య ఆర్టిజం సమస్యల పరీక్షలు నిర్వహించేలా అంగన్ వాడి సిబ్బందికి అవగహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 431 పాఠశాలలున్నాయని, 14208 విద్యార్థులున్నారని తెలిపారు. పిఎం శ్రీ 8 పాఠశాలలు ఉన్నాయని, నూతనంగా ఒక పాఠశాలకు ప్రతి పాదనలు పంపినట్లు తెలిపారు. నోట్స్‌లో పిఎం శ్రీ వివరాలు పెట్టాలని తెలిపారు. 12 భవిత కేంద్రాల్లో 60 మంది విద్యార్థులు ఉన్నారని డీఈఓ చెప్పిన సమాచారం మేరకు ఎలాంటి సేవలు అందిస్తున్నారని ఎంపీ అడిగిన ప్రశ్నలకు డీఈఓ సమగ్ర సమాచారం చెప్పడంలో డీఈఓ కన్ఫ్యూజ్ అవుతున్నారని, ఈ సారి సమగ్ర సమాచారంతో రావాలని, సమగ్ర సమాచారం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలున్న




పిల్లలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కెజిబివి పాఠశాలల్లో స్వీయ రక్షణ, యోగా, ఆరోగ్య పరీక్షలు, రక్త హీనత ఉన్నవాళ్లను గుర్తించి వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటిస్తున్నారా, ఆకస్మిక తనిఖీలు చేయాలని తెలిపారు. మైనింగ్ ఇక్కడ జరుగుతుందని, సీఎస్ ఆర్ నిధులు ఇతర ప్రాంతాలకు ఇస్తున్నారని, ఎందుకు అలా జరుగుతుందని, మీకు ఎలాంటి పవర్స్ ఉండవా అంటూ మైనింగ్ అధికారిని ప్రశ్నించారు. సింగరేణి, జెన్‌కో సీఎస్‌ఆర్ నిధులు ఇవ్వకపోతే ఇలా? ఇది సులభంగా వదిలే విషయం కాదని, పిర్యాదు చేస్తే ఎలా వుంటదో చెప్పండి అని అన్నారు. సింగరేణి అధికారులు సమావేశానికి ఎందుకు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. ఎంపీ రైల్వే లైన్ ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపామని, బొగ్గు రవాణా వల్ల రహదారులు పాడవుతున్నాయని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు. సిఎండి కి బదులు. మీకు కూడా తెలిసి ఉండాలి కదా అంటూ సింగరేణి జియంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సింగరేణి సిఎస్‌ఆర్ నిధులు ప్రాథమిక పనులకు ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం ఇవ్వాలని స్పష్టం చేశారు. చట్టం 10 కిమీ పరిధిలో ప్రాధాన్యత ఇవ్వాలని, తదుపరి 20 కిమి ఇవ్వాలని ఉందని విద్యా, వైద్య, అభివృద్ధికి ఇవ్వడం లేదని, ఇంట్లో ఆస్థిలా లెక్కపెడుతున్నారని ప్రజలు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నా ఖర్చు పెట్టె పరిస్థితి ఎందుకు లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. మా నిధులు మాకు ఇస్తలేరని ఇక్కడ కాకుండా వేరే ప్రాంతాలకు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. పనులు చేసిన వాళ్లు మా ఇంటికి వస్తున్నారని, ఆన్లైన్ చేయాలని, రాజుల సొమ్ము రాళ్ళ పాలని ఎందుకు ఎక్సెస్ ఇచ్చారని, పనులు అయిపోయాయి ప్రారంభం కాని పనుల వివరాలు తనకు తెలియచేయాలని పీఆర్ ఈఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు నిధులు ఇస్తున్నాయని ఎందుకు, కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు మధ్యలో విద్యుత్తు పోల్స్ ఉన్నాయని ప్రజలు ప్రమాదాలతో మరణి స్తున్నారని ఈ సమస్య ఉన్నదా లేదా అంటూ పీఆర్ ఇంజినీర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎంఎఫ్టీ పక్కదారి పట్టించొద్దు, పక్క దారి పడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కెజిబివిల్లో చాలా సమస్యలు ఉన్నాయని, డీఈఓగా ఏవైనా సమస్యలు నా దృష్టికి తెచ్చారా, పేపరు పెడితే సరిపోదని నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అర్బన్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించాలని స్పష్టం చేశారు. పొలాల్లో ఇసుక మేటలు తీసేందుకు అనుమతులు ఇవ్వాలని, తీస్తే రైతులు పంటలు పండించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని తెలిపారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ౣ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, డిఆర్డీఓ బాలకృష్ణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందుల్లేకుండా చూడాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్18, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్, అయోధ్య, అమనగల్ ఐకెపి, సహకార శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, టెంట్, కుర్చీ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని, రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రైతులు ఖాతాల్లో త్వరితగతిన నగదు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రంలో గన్నిసంచులు, టార్పలిన్స్, మ్యాచర్‌మిషన్స్, ప్యాడిక్లీనర్స్, వేయింగ్ మిషన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు అన్ని కేంద్రాలను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏడిఏ శ్రీనివాసరావు, తహశీల్దారు రాజేశ్వర్‌రావు, ఏవో తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.



## జల్ సంచాయ్-జన్ భాగీధారీలో జిల్లాకు ద్వితీయస్థానం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో జలసంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తింపుగా, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ సంచాయ్ – జన్ భాగీధారీ" కార్యక్రమంలో సౌత్ జోన్‌లో జనగామ జిల్లా కు ద్వితీయస్థానం లభించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతోపాటు రూ.కోటి నగదు ప్రోత్సాహాన్ని కేంద్రం ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ 2025, సెప్టెంబర్ 26న సంబంధిత ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. మంగళవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ మంత్రివర్యులు సీఆర్





పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పురస్కారం అందుకున్నట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జల్ సంచాయి-జన్ భాగీదారి (1.0)లో భాగంగా జనగామ జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయలలో వర్షపునీటి ఇంకుడు గుంతలు, రూఫ్‌టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, పాంపాండ్స్, చిన్న నీటి ఊట కుంటలు, కాంటూరు కందకాలు, మ్యాజిక్ సోక్ పిట్స్, చెక్‌డ్యామ్స్ పనులు జాతీయ ఉపాధిహామీ పథకంనిధులతో జిల్లా లోని 281 గ్రామ పంచాయతీలలో అవసా లలో 30,569 పనులను చేపట్టగా భూగర్భ జల నీటిమట్టం పెరిగింది. తద్వారా త్రాగు, సాగునీటి ఎద్దడి లేకుండా పోయిందన్నారు. ఈ పనులను కేంద్ర జల్‌శక్తి శాఖ గుర్తించి జిల్లాకు జల పురస్కారం క్రింద ఒక కోటినగదు రూపాయలు అందించినట్లు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జల్ సంచాయి-జన భాగీదారి 2.0 క్రింద జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా 24 జూన్, 2025రోజన మన జిల్లా మన నీరు అనే నినాదంతో కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో తక్కువ ఖర్చుతో వర్షపు నీటి ఇంకుడు గుంత నిర్మణాన్ని ప్రారంభించి జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులకు తగు సూచనలు చేస్తూ జిల్లా లోని ప్రతీ గ్రామ, మండల, జిల్లాస్థాయి అధికారులకు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. తక్కువ ఖర్చుతో వర్షపు నీటిసంరక్షణ గుంతలు ఇప్పటి వరకు 7,350 నిర్మాణం పూర్తి కాగా, వచ్చే సంవత్సరం మార్చ్ 31 వరకు సుమారు 50వేల వర్షపు నీటి సంరక్షణ గుంతలు నిర్మిచాలని కలెక్టర్ జిల్లాలోని అధికారులకు, సామాజిక సంస్థలకు, ప్రజలకు తెలిపారు. తద్వారా మన జిల్లాలో త్రాగు, సాగునీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లాలోని అందరి మీద ఉందన్నారు. జిల్లాకు లభించిన ఈ జాతీయస్థాయి గుర్తింపు పట్ల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు.

## బాల్య వివాహంతో బాలల భవిష్యత్తు మగ్గిపోకూడదు

**-చైల్డ్ హెల్ప్‌లైన్ కో-ఆర్డినేటర్ గుర్రం తిరుపతి**

**-బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన**

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ట్రైబల్ పాఠశాల కళాశాల, ప్రభుత్వ పాఠశాలలో బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాన్ని భూపాలపల్లి మహిళ, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న డిసిపియు, సిహెచ్ఎల్, డిహెచ్ఈడబ్ల్యు, సఖి విభాగాల సమన్వయంతో చేపట్టడం జరిగిందని చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ గుర్రం తిరుపతి తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులుగా, నవ సమాజ నిర్మాణానికి పునాది కావాలని, బాల్య వివాహంతో బాలల భవిష్యత్తు మగ్గిపోకూడదని తిరుపతి తెలియజేశారు. కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యు అనూష, సఖి మాధవి, ఎన్జీవో శ్రీలత, తెలంగాణ సాంస్కృతిక సారధి శిరీష, ప్రవీణ్, కళా జాత బృందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాజలింగం, రాజేందర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు మిల్లెట్ యూనిట్లు కీలక పాత్ర పోషిస్తాయి

**-వరంగల్ ఎంపి దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య**

**-మిల్లెట్‌తో చేసిన తినుబండారాల స్టాల్ పరిశీలన**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



ఐడిఓసి కార్యాలయంలో చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలు ఏర్పాటు చేసిన మిల్లెట్‌తో చేసిన తినుబండారాల స్టాల్‌ను మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాలతో మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగుతున్న తీరును ప్రశంసించారు. మహిళలు తయారు చేస్తున్న ఆరోగ్యకరమైన మిల్లెట్ ఉత్పత్తులను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మిల్లెట్ యూనిట్ కార్యకలాపాలు, మహిళల తయారీ నైపుణ్యం, మార్కెటింగ్ అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఇలాంటి యూనిట్లు కీలక పాత్ర పోషిస్తాయని, జిల్లా స్థాయిలో మిల్లెట్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ నెలకొనేలా మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మహేంద్ర డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, డిఆర్డీఓ బాలకృష్ణ, జిల్లా అధికారులు చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహణ మహిళలు రజిత, స్రవంతితదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దీపానికి భక్తకోటి కాంతులు

**-భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన మహిళలు**

**-సామూహిక పూజలు నిర్వహించిన భక్తజనం**

కాటారం, నవంబర్ 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో గల శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో చివరి సోమవారం కావడంతో భక్తులు ఉసిరి చెట్టు వద్ద భజన సంకీర్తనలు, భక్తి శ్రద్ధలతో అత్యంత పవిత్రంగా పూజలు, దీపాలు వెలిగించి భక్తి పారవశ్యంతో తులతూగారు. కార్తీక మాసం అంతా ఎంతో నియమ నిష్టలతో ఇంటితో పాటు ఆధ్యాత్మిక వాతావరణంలో ఓం నమ:శివాయ అంటూ మనసునిండా తలుస్తూ శివయ్య సన్నిధిలో పరమ పవిత్రంగా భక్తి పారవశ్యంతో నిలిచారు. గారెపల్లిలోని అయ్యప్ప స్వామి సన్నిధిలో మహిళలు ప్రత్యేక పూజలు చేసి దేదీపాకాంతులతో దేవదేవున్ని స్మరించుకొని అందరికీ సకల శుభాలు కలుగాలని ముందుకు సాగి వేడుకున్నారు.. కార్యక్రమంలో భాగంగా భక్తజనులు స్వామి వారి నామస్మరణతో భక్తి పారవశ్యంతో సాగారు. అనంతరం ఉసిరి చెట్టు కింద కూర్చొని సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమంలో చీమల రాజు, పసకంటి ప్రకాష్, కవ్వాల చంద్రశేఖర్, లక్కాకుల సంజీవ రావు, బీరెల్లి అంజయ్య, మద్ది నవీన్, అందె భాస్కర్ సంధ్య, పసకంటి అంజలి, కవ్వాల శశికళ, మాదుగుల జ్యోతి, మద్ది నీరజ, భీమారపు పద్మ, జ్యోతి, రాజేశ్వరి, శ్రీదేవి, సుజాత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. నషాముక్త్‌భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, కె.అనిల్‌కుమార్, జిల్లా అధికారులు సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మినా, కొనుగోలు చేసినా అక్రమ రవాణా చేసినా సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్‌రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. అనంతరం సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మధుసూదనరాజు, సబిత, శిరీష, దేశిరాం, శ్రీనివాసరావు, శ్రీనివాస్, విజయ, పవన్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నిరుపయోగంలో ఉన్న సామాగ్రిని వినియోగం తెచ్చిన గణితశాస్త్ర విభాగం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :

నిరుపయోగంలో ఉన్న సామాగ్రిని వినియోగంలోకి తీసుకువచ్చి ఆదర్శంగా నిలిచిన గణితశాస్త్ర విభాగం - అధ్యాపక, విద్యార్థి సేవాభావానికి అభినందనలు తెలిపిన వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి. కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధి కార్యక్రమాల పరంపరలో భాగంగా, గణితశాస్త్ర విభాగం విభాగ ఆవరణ సుందరీకరణ, విద్యార్థుల సౌకర్యాల పెంపుదిశగా ముందడుగు వేసింది. విశ్వవిద్యాలయంలో వివిధ ప్రాంతాల్లో ఏళ్లుగా నిరుపయోగంగా పడి ఉన్న పాత రేకులు, స్తంభాలు, స్టీల్ రాడ్లు, చెక్క సామాన్లు, ఇనుప టేబుల్లు, టైల్స్, పోలిష్ రాళ్లు ఇతర నిర్మాణ సామగ్రిని సేకరించి వాటిని తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చి ఆదర్శంగా నిలిచిందని విభాగాధిపతి భారవి శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి, డాక్టర్ సోమయ్య, ఆచార్య వెంకటరామరెడ్డి, ఆచార్య వై.వెంకయ్య, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇర్సులాపురం హాస్టల్‌ను తనిఖీ చేసిన తహశీల్దార్

బయ్యారం,నవంబర్18,ప్రభాతవార్త:

మండలంలో వసతిగృహాల్లో మెనూ అమలుపై జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను తహశీల్దారు నాగరాజు తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదులు పరిశీలించి విద్యార్థుల సమస్యల గురించి ఆరా తీశారు. హాస్టల్లో ఉన్న వంటగదిని, స్టోర్‌గదిని పరిశీలించి నిర్వహకులకు తగు సూచనలు చేశారు. నూతన మెనూ ప్రకారమే రుచికరమైన భోజనం అందించాలన్నారు. వసతిగృహం పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలసి తహశీల్దారు భోజనం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, వార్డెన్ లాలయ్య, పిడి వాలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధురాలు మృతి



పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త

గుర్తు తెలియని గాయపడిన ఓ వృద్ధురాలికి చికిత్స నందిస్తున్న క్రమంలో మృతిచెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. మామునూరు గ్రామ చెరువు కట్ట రోడ్డుకు సమీపంలో ఒక వృద్ధురాలు పడిపోయి ఉండగా గమనించిన స్థానికులు 108 ద్వారా ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతిచెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతురాలి సంబందించి ఎలాంటి ఆదారాలు లేవని మృతురాలికి సంబంధించిన బందువులు, కుటుం బికులు ఎవరైనా ఉన్నచో మామునూరు పోలీస్టేషన్‌ను సంప్రది ంచాలని, ఎవరైనా గుర్తించిన వ్యక్తులు 8712685027, 8712685239, 8712685253 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## ఎంపిపిఎస్ విద్యార్థుల క్షేత్రసందర్శన

పర్వతగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త

క్షేత్ర సందర్శనలో భాగంగా ఎంపీపీ ఎస్ పర్వతగిరి మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులను పర్వతగిరి గ్రామ పంచాయితీకి తీసుకువెళ్లారు. గ్రామపంచాయతీలో పర్వతగిరి మరియు బూర్గుమడ్ల గ్రామ కార్యదర్శులు ఎస్.రఘు , కిరణ్ విద్యార్థులకు గ్రామపంచాయతీ విధులను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమ ణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు పాఠ్యపు స్తకాలలో ఉన్న విషయాలను విద్యార్థులు నిజ జీవితానికి అన్వయించు కుంటారన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో వ్యాసరచన పోటీలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 18 ప్రభాతవార్త :

జాతీయ గ్రంథాలయ వారోత్సవం 5వ రోజు మంగళవారం అంతర్జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, విశ్వవిద్యాలయ గ్రంథాలయం ప్రకృతి వైద్యంపై పుస్తక ప్రదర్శనను నిర్వహించింది, దీనిని కేయూ ఇన్ఫర్మేటిక్స్ విభాగాధిపతి పాలకమండలి సభ్యురాలు డాక్టర్ బి.రమ ప్రారంభించారు. "ప్రకృతి ద్వారా ఆరోగ్యాన్ని తిరిగి కనుగొనండి"



అనే శీర్షికతో ఉచిత ప్రకృతి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రకృతి వైద్యురాలు డాక్టర్ ప్రేరణ ప్రకృతి వైద్యం యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పారు. చాలా మంది విద్యార్థులు ఆమెను వ్యక్తిగతంగా సంప్రదించారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల కోసం "బిట్వీన్ ది లైన్స్ అండ్ ది లింక్స్: రీడింగ్ ఇన్ ది ఇంటర్నెట్ ఎరా" అనే శీర్షికతో వ్యాస రచన పోటీ లో యాభై మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కన్య స్వాముల మహా పడిపూజ

ప్రభాతవార్త సుబేదారి



:బుధవారం రోజు హంటర్ రోడ్ లోని విద్యుత్ నగర్ లో కన్య స్వాముల మహా పడిపూజ మణికంఠ కుటీరంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ పడిపూజ కార్యక్రమానికి గురు స్వాములతో పాటు కన్య స్వాములు పాల్గొని అయ్యప్ప స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు పూజలు నిర్వహించారు అయ్యప్ప మాల ఆదరణ ధరించిన స్వాములు భజనలతో స్వామివారికి అంగరంగ వైభవంగా పల్లకి సేవ చేశారు తదనంతరం 500 మంది స్వాములకు మహాభిక్ష ద్వార కార్యక్రమం ముగింపు పలికారు

## కొనుగోలు వివరాలు ట్యాబ్ లో నమోదు చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



ధాన్యం కొనుగోలు వివరాలను సకాలంలో ట్యాబ్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే ఐ కే పి,పి ఏ సి ఎస్, మెప్మా, ఎఫ్ పి ఓ లకు చెందిన అధికారులు, సిబ్బంది తో ఆయన సమావేశం నిర్వహించారు.రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించిన వెంటనే బిల్లులను పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కార్యాలయం లో సమర్పిస్తే వేగవంతంగా రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశమునకుజిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, డి సి ఓ ప్రవీణ్ కుమార్,వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

మోతె, నవంబర్ 18 ప్రభాత వార్త.

.డ్రగ్స్ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం అని తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిరోధకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఉద్యోగులతో నషాముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్రగ్స్ నియంత్రణ పోరాటంలో ప్రతి పౌరుడు క్రియాశీల భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. గంజాయి,డ్రగ్స్ కొనుగోలు,అమ్మకం, అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని, నేటి సమాజంలో డ్రగ్స్ యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

స్థానిక సీఐ వెంకటేశ్వర్లు

రామన్నపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు యువకులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక సీ.ఐ ఎన్. వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం నిషా ముక్తు భారత్ అభియాన్ లో భాగంగా పట్టణంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో స్థానిక తాసిల్దార్ లాల్ బహదూర్ తో కలిసి వారు మాట్లాడుతూ యువత డ్రగ్స్ సేవించడం వల్ల మానసికంగా, శారీరకంగా చాలా దుష్ప్రయోజనాలు ఎదురవుతాయని తెలిపారు.

## రోడ్డు భద్రత.. సమిష్టి బాధ్యత

ప్రభాతవార్త సుబేదారి:

రోడ్డు భద్రత అనేది కేవలం రవాణా శాఖ కే పరిమితమైన అంశం కాదని, వివిధ శాఖల సమన్వయంతో సమిష్టి బాధ్యతతోనే ప్రమాదాల నివారణకు కళ్లెం వేయవచ్చని డిప్యూటీ ట్రాన్స్పోర్టు కమిషనర్ నరేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సెమినార్ కు ముఖ్య అతిథిగా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ జి. సురేష్ రెడ్డి, గౌరవ అతిథులుగా లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ యస్. రాజేశ్వర్ , మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. మాధవి హాజరయ్యారు. దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అధ్యక్షతన జరుగగా సమన్వయ కర్త లుగా సౌత్ సెక్రటరీ జనరల్ మొగిలి చర్ల సుదర్శన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ లు వ్యవహరించారు. సెమినార్ లో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ జి. సురేష్ రెడ్డి మాట్లాడుతూ, అత్యధిక రోడ్డు ప్రమాదాలు మితిమీరిన వేగం వల్ల , మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరగడం, డ్రైవర్ నిర్లక్ష్యం కూడా తోడవుతున్నదని అన్నారు.. రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి, కార్యదర్శి సుప్రభ హత్వార్, నిజామాబాద్ జిల్లా వినియోగదారుల ప్రతినిధులు సందు ప్రవీణ్ కుమార్, గైనీ రత్నాకర్, మహదేవుని శ్రీనివాస్, వి. యస్. వర్మ, రాజుల రాంనాథం, యాటకర్ల దేవేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గన్నోజు నాగరాజు, హన్మకొండ అధ్యక్షుడు గంగ రాజు సతీష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రావుల రంజిత్




కుమార్, ముర హరి కార్తీక్ , మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామారపు రాము, రవాణా శాఖ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం సెమినార్ కు అధ్యక్షత వహించిన సాంబరాజు చక్రపాణి, సమన్వయ కర్తలు మొగిలి చర్ల సుదర్శన్, బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ లు ప్రవేశ పెట్టిన తీర్మానాలను సెమినార్లో ఆమోదించారు. రోడ్డు ప్రమాదాలకు మొదటి కారణం వాహనాల డిజైనింగ్ లో లోపాలు డ్రైవింగ్ నిర్లక్ష్యం , రోడ్డు వాతావరణం ,రోడ్డు డిజైనింగ్ లో లోపాలు ప్రధాన కారణాలుగా పేర్కొంటూ వీటిపై తదుపరి చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా వినియోగదారుల ప్రతినిధులుగా వివిధ రంగాలలో గణనీయ సేవలు చేసిన వినియోగదారుల ప్రతినిధులను వశంతా పత్రాలతో సత్కరించారు.

## కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ లో గుర్తింపు ఉంటుంది

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

భువనగిరి రూరల్ నవంబర్ 18 ప్రభాతవార్త

: కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మునుగోడు శాసనసభ్యులు, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండలో ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్తుండగా మార్గమధ్యలో భువనగిరి పట్టణ నల్లగొండ రోడ్డులో పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులను ఏనాటికి మరువలేనని మొదటగా పార్లమెంట్ సభ్యులుగా నన్ను ఆదరించి గౌరవించి ఎన్నో త్యాగాలు చేసి పార్టీ కోసం నిబద్ధ కాంగ్రెస్ పార్టీ నాయకులకు రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్ నక్కల ఆదినారాయణ యాదవ్, పిట్టల బాలరాజ్,నాగారం శంకర్,ఏదు మేకల మహేష్ యాదవ్, ఎండి, వాజిద్,ఉపేందర్ చారి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గ్యాస్ చిన్న, బింగి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఝాన్సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

జాజిరెడ్డిగూడెం నవంబర్18 (ప్రభాతవార్త)

జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ ప్రాంతంలో ఎంపీడీవో ఝాన్సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని, వాటిని పూర్తిగా దూరం పెట్టాలని సూచించారు.అలాగే వయోవృద్ధులతో సమావేశం నిర్వహించి, వారి హక్కులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. వృద్ధుల సమస్యలను వినిపించి, త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.

## గాంధీ నగర్లో వరాహాల ను నియంత్రించాలి

మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్

మిర్యాలగూడ, నవంబర్ 18 ప్రభాతవార్త

పట్టణం లోని గాంధీనగర్ 35 వార్డు పరిధిలో విస్తరించిన పందులను నియంత్రించాలని మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. కాలనీ పరిధిలో విస్తృతంగా వరహాలు సంచారిస్తున్నాయని, వీటి ద్వారా దోమలు అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. వార్డు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కమిషనర్ స్పందించి కాలనీ నుంచి పందులను తరలించేలా పెంపకం దారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.




## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులు ప్రత్యేక పూజలు

28వ రోజుకు చేరిన అయ్యప్ప అన్నదానం

మిర్యాలగూడ నవంబర్ 18 ప్రభాతవా

మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో స్వాములకు నిర్వహిస్తున్న మహా అన్నప్రాసన వితరణ కార్యక్రమం మంగళవారం నాటికి 28వ రోజుకు చేరుకుంది. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వ్యాపార, సామాజికవేత్త గుడిపాటి నవీన్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి సేవలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వాములతో కలిసి అన్నప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా బిఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపడుతున్నామని బ్రదర్స్ తెలిపారు. ప్రతిరోజు సుమారు 3,500 మంది అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి, శివ స్వామి భక్తులు ఈ మహా అన్నప్రసాద వితరణలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, 25 వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ డిప్, లాటరీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇన్స్పెక్టర్ మన్మధకుమార్

చౌటుప్పల్, నవంబర్ 18 ప్రభాతవార్త

లక్కీ డిప్, లాటరీ, చీటీ డ్రా పేర్లతో జరుగుతున్న మోసపూరిత కార్యక లాపాలపట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని చౌటు ప్పల్ ఇన్స్పెక్టర్ జి మన్మధ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన వ మాట్లాడుతూ కొంత మొత్తంలో డబ్బు చెల్లిస్తే ప్లాట్లు, బైకులు, విలువైన వస్తువులు, పెద్ద మొత్తంలో నగదు గెలుచ ుకోవచ్చని ఆకర్షణీయ ప్రకటనలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం చట్టరీత్యా నేరమని, పౌరులను మోసం చేస్తూ చట్ట వ్యతిరేకంగా లాటరీలు, లక్కీ డిప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి మోసపూరిత ప్రచారాలను నమ్మవద్దని, అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ధైద రవీందర్

రామన్నపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పెసర జాన్ రెడ్డి మాతృమూర్తి అయిన పెసర అండమ్మ ఇటీవల మృతి చెందడంతో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధైద రవీందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. వెంట యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్, చిట్టి మల్ల కుమార్, వెంకటాచారి, మల్లయ్య, మచ్చ గిరి, నరసింహ, మల్లారెడ్డి, ప్రశాంత్, రవి, నవీన్, లింగయ్య సత్తయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.

# దేశ సంపద కార్పొరేట్ల పాలు

-- ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలు

-- మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ప్రజాస్వామ్య విధానాలకు తిలోదకాలిస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు నేటి ప్రభుత్వాలు ధారదత్తం చేస్తున్నాయని సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ వందేళ్ల చరిత్ర సందర్భంగా నిర్వహిస్తున్న జాత మంగళవారం హుజురాబాద్ పట్టణంకు చేరింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ వందేళ్ల ప్రజా ఉద్యమాల చరిత్ర కలదని, అనేక మంది త్యాగ ధనులు, పోరాట యోధుల త్యాగాలను రాష్ట్ర వ్యాపితంగా ప్రజలకు తెలియజేస్తూ జాత నిర్వహిస్తున్నట్లు అన్నారు. ఈనెల 15న కొమురం భీమ్ జిల్లా జోడే గాట్ నుండి ప్రారంభమైందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, భారతదేశ విముక్తి కోసం మిలిటెంట్ ఉద్యమాలు నడిపినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో దేశంలో కమ్యూనిస్టు పార్టీలు మరింత బలపడాలని వామపక్ష, ప్రజాతంత్ర పురోగామి శక్తులు ఏకం కావాలని ఆయన అన్నారు. బిజెపి పార్టీ 2014 ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రగడ్బాలు పలికిన బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి చేయలేదని, అంతేకాకుండా దేశంలో బిజెపి పార్టీ ప్రజల మధ్య మత విశ్వాసాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకున్నారు అని ఆయన అన్నారు. దేశ సంపదను ఆదాని, అంబానీ కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందన్నారు. బిజెపి పాలనలో ప్రజాస్వామ్య హక్కులు హరించుకు పోతున్నాయని, ఒకవైపు మావోయిస్టులు చర్చలకు వస్తామని చెప్పిన చంపివేయడం సరికాదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలుపరచడంలో బిజెపి పూర్తిగా విఫలమైందని, తనకు నచ్చిన విధంగా మెజారిటీ ఉందన్న కారణంగా పరిపాలన చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య వాదులంతా బిజెపి విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ జాతాలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపెల్లి శ్రీనివాస రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కళావేనా శంకర్, ఏఐయస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంత రెడ్డి, డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా, ఓయూ నాయకులు రెహమాన్, కన్నం లక్ష్మి, నారాయణ, హుజురాబాద్ మండల కార్యదర్శి ఇల్లందుల రవి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, పొనగంటి కేదారి, బత్తుల బాబు, కొయ్యడ సృజన్ కుమార్, గూడెం లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, గజ్జి ఐలయ్య, రత్నాకర్, గడిపే మల్లేష్, జాగిరి సత్యనారాయణ, నాయకులు రాము, కనుకం సాగర్, కార్మికులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం హుండీ లెక్కింపు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు కార్యనిర్వాహణ అధికారి కే. సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా హుండీ లెక్కింపు తో 1,23,853 రూపాయలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కింపులో పరిశీలకులు పి. సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొలిపాక శంకర్, ధర్మకర్తలు మాచర్ల నరేష్, భూసారపు శంకర్, ఎర్ర మధులత, రమేష్, అర్చకులు అవధానుల భాస్కర శర్మ, సిబ్బంది లోకేష్, అశోక్, కొండారెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత ములుగు జిల్లాను నిర్మిద్దాం




తుల.రవి, జిల్లా సంక్షేమ అధికారి, ములుగు.
డ్రగ్స్ మహమ్మారిని తరిమికోడదామని ప్రతిజ్ఞ.







**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** నషా ముక్త్ భారత్ అభియాన్ 5 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకొని దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ల సాధికార శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జూనియర్ కళాశాల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహిరంగ అవగాహన, ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి తుల రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అందరం కలిసి డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని సందేశం ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని, మీ తల్లి తండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, ఈ దేశానికి గొప్ప ఆస్తిగా ఎదగాలని సూచించారు. చదువుతున్న యువతలో వారు స్వతహాగా మంచి ఆలోచనతో ఉన్నా కూడా చుట్టూ ఉన్న సహచరుల ప్రభావం వల్ల కూడా చాలా మంది సిగరెట్, గంజాయి వంటి డ్రగ్స్ కి అలవాటు అయ్యే ప్రమాదం ఉందని, ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వారు నుండి దూరం కావడం చాలా కష్టం, సమాజం కూడా ఇలాంటి వారిని చిన్న చూపు చూస్తుంది. ఇలా డ్రగ్స్ కి బానిస అయిన వారిని బయటకు తీసుకు రావడానికి కేవలం కౌన్సిలింగ్ అనే ఒక మార్గం మాత్రమే ఉందని, ఎవరినైనా అలాంటి పరిస్థితుల్లో గుర్తిస్తే టిజిఏఎన్బి, నషా ముక్త్ భారత్ అభియాన్ విభాగాలను సంప్ర దించాలని అన్నారు. ఒక అందమైన జీవితం మీ కోసం ఎదురు చూస్తుందని, దానిని సాధించడం కోసం ప్రయత్నించాలని సూచించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ మాట్లాడుతూ నేటి సమాజాన్ని డ్రగ్స్ భూతంలా పట్టి పీడిస్తుందని, డ్రగ్స్ అంటే గంజాయి మాత్రమే కాదని సిగరెట్, గుట్కా, జర్దా అది ఏ రూపంలో ఉన్నా డ్రగ్స్ గానే భావించాలని తెలిపారు. కంట్రోల్ గా డ్రగ్స్ తీసుకుంటున్నాం అనుకునే వాళ్ళు కూడా వాటికి అలవాటైతే వారే డ్రగ్స్ కంట్రోల్ లోకి వెళ్తారని అన్నారు. ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వాటిని కొనుక్కోవడం కోసం దొంగతనాలకు అలవాటు అయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు. చదువుల్లో టాపర్ గా ఉండి ఎంతో గొప్ప స్థానానికి వెళ్తారు అని అనుకున్న వాళ్ళు కూడా ఊహించని స్థాయికి దిగజారి పోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ చుట్టుపక్కల ఉన్న వారిపై, స్నేహితులపై ఓ కన్ను వేసి ఉంచాలని, వారి క్రమశిక్షణ, ప్రవర్తన లో ఏవిధమైన మార్పులు గమనించినా వారికి కౌన్సిలింగ్ చేయాలని, లేనిచో టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ శాఖ చేస్తున్న యజ్ఞం లో భాగస్వామ్యం కావాలని ప్రతిఒక్కరికీ సూచించారు. నేటి సమాజంలో కొందరు అక్రమార్కులు వ్యాపారా త్మక ధోరణిలో పసి పిల్లలకు చాకోలెట్స్ రూపంలో డ్రగ్స్ ను అలవాటు చేయించి ఆ మత్తులోకి లాగేస్తుండటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. దీన్ని సవాల్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహ్నిచడం జరుగుతుందని అన్నారు. కావున యువత డ్రగ్స్ కి అలవాటు కావడం వలన వారి నిండు భవిష్యత్తు చీకటిలోకి నెట్టివేయబడుతుంది అని అన్నారు. రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధుల పై కూడా అత్యంత క్రూరంగా జరుగుతున్న లైంగిక దాడుల్లో డ్రగ్స్ తీసుకున్న వారే అధికంగా ఉంటున్నారని అన్నారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే చాలా కష్టమైన విషయం కాబట్టి, మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం తెలంగాణ ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని, దీనిని విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో అంతా భాగస్వాములం అవుతామని కమ్యూనిటీ ఎడ్యుకేట్ డి. అనూష ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి తులరవి ములుగు మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత తో కలిసి జెండా ఊపి డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా ప్రత్యేక ర్యాలీని ప్రారంభించగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి విచ్చేసిన దాదాపు 200 మంది విద్యార్థినీ విద్యార్థులు, యువత, ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, మహిళాభి వృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా ఇంచార్జ్ నాగేంద్ర, డి డబ్ల్యు ఓ కార్యాలయ సిబ్బంది మీర్జా బేగ్, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి సి పి యు, సి హెచ్ ఎల్, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, వివిధ శాఖల అధికార యంత్రాంగం, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త:** నా మీద కోసం ఉంటే కేసులు పెట్టుకోండని, అంతేకానీ అభివృద్ధిని అడ్డుకోవద్దని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం లోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 288 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై కోపంతో ఎన్ని కేసులు పెట్టిన, జైలుకు పంపిన ప్రజల పక్షాన పోరాటం ఆపను అని అన్నారు. మాజీ సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆపిందో చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా డ్రామా ఆడుతారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆడబిడ్డలకు చెక్కుల పంపిణీ చేయడానికి కూడా ప్రభుత్వం అడ్డు తగులుతుందని, మంత్రి కి చెప్పి చెక్కుల పంపిణీ చేయాలని చెప్పారని, దానిని తీవ్రంగా వ్యతిరేకించి గతంలోనే కోర్టు నుంచి తనకు అనుకూలంగా తీర్పు తెచ్చుకున్నానని గుర్తు చేశారు. చెక్కులను ఆలస్యం చేసేందుకు చూశారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమానికి అధికారులను రానివ్వకుండా అజమాయిషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నిలదీస్తే తనపై కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెట్టిన చివరికి జైల్లో వేసిన ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే వరకు ప్రజల తరఫున పోరాటం చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి ఆడబిడ్డలను మోసం చేస్తున్నారని అన్నారు. కేసిఆర్ ఎన్నికల సమయంలోనే మోసపోతే గోసా పడతారు అని చెప్పిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలు పక్కన పెడితే కేసిఆర్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. అసలు కేసిఆర్ అమలు చేసిన చాలా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలుపుదల చేసిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని, ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకాలు ఆడుతారని అన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రైతు భరోసా డబ్బులు వేసి ఎన్నికలకు వెళ్తారని, ఏవైనా ఎన్నికలు వస్తేనే ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు ప్రభుత్వానికి గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టేలా తీర్పు నివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

